



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి: 3 సంచిక: 351, పేజీలు - 08

ఆదివారం, ఏప్రిల్ 7, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


# ట్యాపింగ్ నిరూపించడం సాధ్యమేనా.?

## - రాజకీయంతోనే ముగిసిపోతుందా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ అంశంలో విచారణలో వెల్లడవుతున్న విషయాలు అంటూ మీడియాలోకి వస్తున్న అంశాలపై విస్తృత ప్రచారం జరుగుతోంది. రాజకీయ హడావుడి చూసి దేశం మొత్తం ఆశ్చర్యపోతోంది. ట్యాపింగ్ అలా జరిగిందా అని అందరూ ఆశ్చర్యపోతున్నారు. కానీ నిరూపించగలరా అన్నది మాత్రం సందేహంగ్గా మారింది. న్యాయనిపుణులు కూడా ట్యాపింగ్ అంశాన్ని నిరూపించడం అసాధ్యమన్న భావనలో ఉన్నారు. ఎందుకంటే అసలు ఇప్పటి వరతూ ఒక్కటంటే ఒక్క కేసు కూడా టెలిగ్రాఫ్ చట్టం కింద పెట్టలేదు. టెక్నాలజీ కనిపించని ఈ కాలంలో ఇంకా అసాధ్యమన్న అభిప్రాయం ఉంది.

### ట్యాపింగ్ కేసు ఇంకా పెట్టలేదు.. అసలు కేసులు వేరే

ఇప్పుడు ట్యాపింగ్ పేరుతో తెలంగాణలో జరుగుతున్న హడావుడిలోనూ ట్యాపింగ్ కేసు కాదు. బ్లాక్ మెయిల్ చేయడం డబ్బులు వసూలు చేయడం వంటివి పెడుతున్నారు. అంటే ట్యాపింగ్ ద్వారా ఫలానా నేరాలు చేశారని అంటున్నారు. అందుకే కేటీఆర్ ఏమీ చేయలేరని స్టేట్‌మెంట్ ఇచ్చారు. ప్రస్తుతం తెలంగాణ రాజకీయం అంతా ఫోన్ ట్యాపింగ్ చుట్టూనే తిరుగుతోంది. అనేక రకాల ఆరోపణలు తెరపైకి వస్తున్నాయి. అయితే ఈ విషయంలో మాజీ మంత్రి కేటీఆర్ చాలా డేరింగ్ ప్రకటన చేశారు. కేటీఆర్ ధైర్యానికి చాలా కారణాలు ఉన్నాయని అనుకోవచ్చు. అందులో మొదటిది ఫోన్ ట్యాపింగ్ అనే నేరాన్ని ఇప్పటి వరకూ నిరూపించలేదు. నిరూపించే టెక్నాలజీ ఉందా అది మన న్యాయవ్యవస్థను మెప్పిస్తుందా అన్నదానిపై ఎన్నో డౌట్లు ఉన్నాయి. అందుకే టెలిగ్రాఫ్ చట్టం ప్రకారం ఇంత వరకూ ఒక్క కేసు కూడా నమోదు చేయలేకపోయారని నిపుణులు చెబుతున్నారు. తెలంగాణ పోలీసులు టెలిగ్రాఫ్ యాక్ట్ కేసు పెడతామని చెప్పారు కానీ.. ఇంత వరకూ పెట్టారో లేదో స్పష్టత లేదు.

### ట్యాపింగ్ కేంద్రంగా జరిగిన తప్పులపై విచారణ



ప్రస్తుతం తెలంగాణలో ట్యాపింగ్ ఇష్యూ మీద జరుగుతున్న వ్యవహారం విచారణలు ఏవీ నిజమైన ట్యాపింగ్ కేసు కాదు. ట్యాపింగ్ చేసి ఏం చేశారన్నదానిపైనే విచారణ జరుపుతున్నారు. ఫలానా చోట్ల డబ్బులు పట్టుకున్నామని వారిని బ్లాక్ మెయిల్ చేశామని ఫలానా వారి వ్యక్తిగత విషయాలు తెలుసుకుని ఆస్తులు రాయించుకున్నారన్న కోణంలోనే పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. వీటి ఆరోపణలకు మూలం ట్యాపింగ్. ప్రత్యేకంగా వార్ రూముల్ని పెట్టుకుని 6లో ▶

కేజ్రీవాల్‌కు

# ఈడీ షాక్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ మద్యం కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ కావడంతో ఆయనను సీఎం పదవి నుంచి తప్పించాలని ఇటీవల దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. తాము అలా ఆదేశాలు ఇవ్వలేమని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్, రాష్ట్రపతి వద్దకు వెళ్లాలని పిటిషనర్‌కు సూచించింది. ఈ క్రమంలోనే జైలు నుంచి పాలన 6లో ▶

'న్యాయపత్రం' పేరుతో

# మేనిఫెస్టో

## - తుక్కుగూడలో విడుదల చేసిన రాహుల్ గాంధీ

- యువతకు ఏడాదికి రూ.1 లక్ష వచ్చేలా ఉపాధి కల్పిస్తామని హామీ
- నారీ న్యాయ్‌లో భాగంగా పేదింటి మహిళకు రూ.1 లక్ష ఇస్తామన్న రాహుల్ గాంధీ
- కిసాన్ న్యాయ్‌లో భాగంగా స్వామినాథన్ ఫార్ములా ప్రకారం మద్దతు ధర ఇస్తామని హామీ
- కార్మికులకు కనీస దినసరి వేతనం రూ.400 ఉండేలా చూస్తామన్న కాంగ్రెస్ అగ్రనేత
- తొంభై శాతం దళిత, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేస్తామన్న రాహుల్ గాంధీ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలోని నిరుద్యోగులకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శుభవార్త వినిపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 25 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామని గుర్తు చేసిన రాహుల్ గాంధీ త్వరలోనే మరో 50 వేల 6లో ▶




మేనిఫెస్టో కాపీలు చూపించే దమ్ము

# చంద్రబాబుకు ఉందా?

## - ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తేనే అభివృద్ధి అన్న సీఎం జగన్



- నెల్లూరు జిల్లా కావలిలో సీఎం జగన్ మేమంతా సిద్ధం సభ
- చంద్రబాబుపై తీవ్ర విమర్శలు గుప్పించిన సీఎం జగన్
- చంద్రబాబు పేరు చెబితే గుర్తుకువచ్చే పథకం ఒక్కటీ లేదని ఎద్దేవా
- అబద్ధాలు, మోసం, కుట్రలు కలిపితే చంద్రబాబు అని వ్యాఖ్యలు

**నెల్లూరు (ప్రశ్న న్యూస్)** ఏపీ సీఎం జగన్ నేడు మేమంతా సిద్ధం 9వ రోజు యాత్ర కొనసాగిస్తున్నారు. నెల్లూరు జిల్లా కావలి బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం జగన్ ప్రసంగిస్తూ, విపక్ష నేత చంద్రబాబును లక్ష్యంగా చేసుకుని విమర్శనాస్త్రాలు సంధించారు. చంద్రబాబు పేరు చెబితే గుర్తుకువచ్చే పథకం ఒక్కటీ లేదని అన్నారు. అబద్ధాలు, మోసం, కుట్రలు కలిపితే చంద్రబాబు అని అభివర్ణించారు. ఎన్నికల మేనిఫెస్టో అంటూ గతంలో రంగురంగుల కాగితాలు ఇచ్చాడని, వాటిలో ఎన్ని 6లో ▶



కడప గడపలో అక్కాతమ్ముళ్ల

# పొలిటికల్ వార్

## - వివేకా హత్యకేసుపై ముదిరిన మాటలు

- ఆసక్తికరంగా కడప రాజకీయం
- వైఎస్ అవినాష్ వ్యాఖ్యలకు షర్మిల కౌంటర్
- కాల్ రికార్డ్స్ ఎందుకు మ్యాచ్ అవుతున్నాయని ప్రశ్న



**కడప (ప్రశ్న న్యూస్)** కడప జిల్లాలో అక్కాతమ్ముళ్ల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. వైసీపీ నేత, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల మధ్య పరస్పర విమర్శలు కొనసాగుతున్నాయి. కడప లోక్ సభ స్థానం నుంచి బరిలో ఉన్న షర్మిల ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్ వివేకా హత్యకేసును పదేపదే ప్రస్తావిస్తున్నారు. అలాగే హత్యకేసులో నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డికి టికెట్ ఎలా ఇస్తారంటూ వాగ్బాణాలు సంధిస్తున్నారు. ఈ క్రమంలోనే షర్మిల ఆరోపణలపై వైఎస్ అవినాష్ రెడ్డి శనివారం స్పందించారు. మనిషి పుట్టుకే అయితే కొంచెమైనా విజ్ఞత, విచక్షణ ఉండాలంటూ షర్మిల పేరు ఎత్తకుండానే అవినాష్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో వైఎస్ అవినాష్ రెడ్డి మీద తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు షర్మిల." 6లో ▶

కూటమి అధికారంలోకి రాగానే

# 20 లక్షల ఉద్యోగాలు

## - పల్నాడు జిల్లా క్రోసూరులో ప్రజాగళం సభ

- రాబోయేది ఎన్డీయే ప్రభుత్వం అని చంద్రబాబు ఉద్ఘాటన
- ఏ ఒక్క మైనారిటీకి కష్టం కలగకుండా చూసుకుంటామని భరోసా
- నాడు రాముడికి ఉడుత కూడా సాయం చేసిందని వెల్లడి
- ఒంటరిని అంటూనే జగన్ శవాలతో వస్తున్నాడని విమర్శలు

**పల్నాడు (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ప్రయోజనాల కోసమే బీజేపీ, జనసేన పార్టీలతో పొత్తు పెట్టుకున్నామని టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తమ కూటమి అధికారంలోకి రాగానే రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులకు చంద్రబాబు హామీ ఇచ్చారు. యువతకు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రంలో అన్ని రంగాలను జగన్ 6లో ▶



కేసీఆర్ ప్రజల్లోకి వెళ్తే

# వారికి నిద్ర పట్టడం లేదు

## - మంత్రుల వ్యాఖ్యలపై హరీష్ రావు కౌంటర్

**జహీరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేసీఆర్ ప్రజల్లోకి వెళ్తే మంత్రులకు నిద్ర పట్టడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. జహీరాబాద్ లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై మంత్రులు చేసిన వ్యాఖ్యలపై ఆయన స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 6లో ▶




# చర్లపల్లి జైల్లో చిప్పకూడు తినిపిస్తా

## - కేసీఆర్‌కు రేవంత్ వార్నింగ్

- ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదన్న రేవంత్ రెడ్డి
- కూతురు జైలుకు వెళ్లిందని, కేసీఆర్‌కు కాలు విరిగిందని ఇప్పటి వరకు ఓపిక పట్టామని వ్యాఖ్య
- కేసీఆర్ కుటుంబానికి జైల్లో డబుల్ బెడ్రూం ఇల్లు కట్టిస్తానన్న ముఖ్యమంత్రి
- వెంట్రుక కూడా పీకలేడు అంటావా? మా కార్యకర్తలు తలుచుకుంటే ఒంటి మీద నూలుపోగు ఉండదని హెచ్చరిక

6లో ▶



రాహుల్ గాంధీకి దమ్ముంటే కాంగ్రెస్ హామీలపై

# చర్చకు రావాలి

## - కిషన్ రెడ్డి ఛాలెంజ్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తుక్కుగూడ సభలో అవగాహన లేకుండా రాహుల్ గాంధీ మాట్లాడారంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. మీరు ఇచ్చిన హామీలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని సెటైర్లు వేశారు. తెలంగాణ కు ఇచ్చిన హామీలు గురించి మాట్లాడాలని, దమ్ముంటే రాష్ట్రానికి ఇచ్చిన నిధులపై రాహుల్ గాంధీ చర్చకు రావాలని సవాల్ విసిరారు. రైతు రుణమాఫీ చేస్తామన్న రాహుల్ గాంధీ, అధికారంలోకి వచ్చాక హామీ ఎందుకు అమలు చేయలేదని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

### మద్దతు ధర అప్పుడు, ఇప్పుడు..

6లో ▶



## మంథని రెవెన్యూ డివిజన్ పరిధిలోని అగ్రికల్చర్ ఏడి, ఏవో, ఆఫీస్ ఖాళీ కుర్చీలతో బోసిపోతున్న వైనం.



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులు సకాలంలో హాజరు కాక రైతులకు అందుబాటులో లేక అనేక ఇబ్బందులకు రైతులు గురవుతున్నారు ప్రజా పాలన ప్రభుత్వంలో అధికారులు రైతులకు వ్యవసాయదారులకు,అందుబాటులో ఉండే అధికారులు ప్రభుత్వమిచ్చే జీతాలు తీసుకుంటూ ప్రజలకు సేవ చేసేవారే తన సొంత ప్రయోజనాలకు అధికారంతో చెలాయిస్తున్నారు. మారుమూల ప్రాంతమైన రెవెన్యూ డివిజన్ పరిధిలోనే అగ్రికల్చర్ ఆఫీసులు ఇలా ఉంటే రైతుల కష్టాలను పట్టించుకునే నాథుడే కరువైండు వివిధ గ్రామాల నుండి మండుటెండలో వచ్చినా కూడా రైతుల ఇక్కట్లను తీర్చేవారు కనుమరుగైపోయినారు అధికారులు రైతుల పట్ల జవాబిదారి తనముతో ప్రజల కష్టసు ఖాలను పట్టించుకోవడం లేదు ఇట్టి విషయాలపై ప్రజా ప్రశ్న న్యూస్ వాకప్ చేస్తే ఇట్టి విషయంపై అధికారులు స్పందన కరువైంది ఈ విషయమును కలెక్టర్ దృష్టికి, జిల్లా వ్యవసాయ అధికారి దృష్టికి.ప్రజా ప్రశ్న న్యూస్ ద్వారా రైతులు తెలిపారు. ఇట్టి విషయంపై పై అధికారులు తగిన చర్యలు తీసుకోకపోయి నట్లయితే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

## మాల, మాదిగల పట్ల ప్రేమ ఒలకబోస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్?



**మంథని( ప్రశ్న న్యూస్ )** పెద్ద పెల్లి పార్లమెంటు పరిధిలోని ధర్మపురి నియోజకవర్గము నుండి గతంలో సాంఘిక సంక్షేమ శాఖ మాజీ మంత్రిగా పనిచేసిన కాలంలో గత ప్రభుత్వ బిఆర్ఎస్ అధికార దాహంతో మాల,మాదిగల వివిధ ఉపకులాల పట్ల ఉదాసీన వైఖరి అవలంబించి నేను అభివృద్ధి చేసినానని గొప్పలు చెప్పుకొని మళ్లీ పెద్ద పెల్లి పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నానని ప్రజలను తప్పు దోవ పట్టిస్తూ ఓట్ల అడుగుతున్నాడు. కొందరు రాజకీయ ముసుగులో ఉండి మాదిగలకు టిక్కెట్ ఇయ్యలేదని గడ్డం వంశీని ప్రశ్నిస్తున్నారు.మరి కొప్పుల ఈశ్వర్ ఏ కులం? ఆయనకు పెద్దపల్లి పార్లమెంటు టికెట్ కేటాయించినప్పుడు మాదిగలకు కొప్పులేశ్వర్ కులం గుర్తుకు రాలేదా? మాజీ మంత్రి ఏ సామాజిక వర్గానికి చెందిన వారు ఓ రాజకీయ నాయకులారా ఒక్కసారి ఆలోచన చేయండి. బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ రాజకీయ రిజర్వేషన్ల ఫలాలను అనుభవిస్తూ షెడ్యూలు కులాల అభివృద్ధికి కొప్పుల ఈశ్వర్ ఏమాత్రం తోడ్పాటు అందించాడో అందరి ప్రజలకు తెలిసిన విషయమే? కాకా కుటుంబం పైన వంశీ పార్లమెంట్ టికెట్ పై కొందరు బురద చల్లుతున్నారు. ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేసినట్లయితే అంబేద్కర్ ఇచ్చిన ఓటు ద్వారా ప్రజలే తగిన బుద్ధి చెప్తారు. 140 సంవత్సరాలు కలిగిన కాంగ్రెస్ పార్టీ సర్వ విధాల ఆలోచన చేసి గడ్డం వంశీ ఉన్నత చదువులు చదివిన వ్యక్తి అని యువకుడు అని సర్వశక్తులతో పని చేస్తాడని సోనియా గాంధీ దీవెనలతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలతో. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఆశీర్వదించి గెలుపు గుర్రానికే పార్లమెంట్ టిక్కెటు కేటాయించినారు. కులము తోటి అవాక్కులు చేవాకులు ఇకనుండి అయినా మానుకొని ఐకమత్యంతో పనిచేసి గడ్డం వంశీ గెలుపుకు పరస్పర సహాయ సహకారాలు అందించి పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ఓటు అనే ఆయుధంతో ఓట్లు వేసే మహాశయులను కోరుతున్నాము.

## నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన వే బ్రిడ్జి కాంటాను తొలగించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్.



మంథని (ప్రశ్న న్యూస్) మంథని డివిజన్ కేంద్రంలోని నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన వే బ్రిడ్జి కాంటాను తొలగించాలని ఈరోజు మంథని ఆర్%ఆ%బి అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ పరిధిలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా ఆర్ %ఆ% బి రహదారిని ఆనుకొని నిబంధనలకు విరుద్ధంగా వే బ్రిడ్జి కాంటాను ఏర్పాటు చేశారు.ఇదే ప్రాంతంలో ఇసుక లారీలను పార్కింగ్ చేస్తున్నారు.వే బ్రిడ్జి కాంట పక్కనుండి దాదాపు 350 ఇసుక లారీల రవాణా జరుగుతుందని అన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం వే బ్రిడ్జి కాంటాలు ఇసుక క్వారీ ఉన్నచోటనే లోడింగ్ చేసే ప్రాంతంలోనే ఉండాలి.విచ్చలవిడిగా రహదారిని ఆనుకొని వే బ్రిడ్జి కాంటాను ఏర్పాటుచేశారని బూడిది గణేష్ పేర్కొన్నారు. వే బ్రిడ్జి కాంటా వలన రహదారిపై అస్తవ్యస్తంగా ఇసుక లారీలను పార్కింగ్ చేయడం వల్ల వాహనాదారులు ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు.అలాగే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు.ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అక్రమ వే బ్రిడ్జి కాంటాను తొలగించాలని ఈ సందర్భంగా అయన అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మాదాపూర్ లోనీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గురుకులం అకాడమీ లో కూచిపూడి నాట్య గురువర్యులు కళాజ్యోతి, కళా నంది పురస్కార గ్రహీతలు పొపురి లక్ష్మి తులసి,శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఆధ్యంతం అలరించింది. వినాయక కౌతం ,జయము జయము, సాధించవే మనసా, తక్కువేమి మనకు, చిదంబరేశ్వర నటరాజ, శివ తాండవం, జతిస్వరం, మరకత మణిమయ మొదలైన అంశాలను వేద, సత్య, రసజ్ఞ, కృతి, అనన్య, అధ్య, అలేఖ్య, శ్రీ భవ్య, శ్రీ వర్షిణి మొదలైన కళాకారులూ ప్రదర్శించి మెప్పించారు.

# పక్కా ప్రణాళికతో నీటి ఇబ్బందులను అధిగమించాలి శుద్ధిచేసిన త్రాగునీరు సరఫరా చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కార్యాచరణ క్షేత్రస్థాయిలో మెదక్ జిల్లాలో సుడిగాలి పర్యటన చేసి స్వయంగా తాగునీటి సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ సంగారెడ్డి జిల్లా హత్నూర మండల్ బోర పట్ల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంటును పరిశీలించిన కలెక్టర్ నర్సాపూర్మండలంలోని ,లింగాపూర్ రుస్తుంపేట గ్రామాలలో క్షేత్రస్థాయి పర్యటన ఇంటికి సమృద్ధిగా త్రాగునీరు సరఫరా చేసేందుకు పక్కా ప్రణాళిక సిద్ధం జిల్లాలో వేసవి కాలంలో త్రాగు నీరు ఇబ్బందులు రాకుండా అధికారులు సమన్వయం తో పని చేస్తూ త్రాగు నీటి సరఫరా చేయాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.శనివారం తాగునీటి సమస్యలను క్షేత్రస్థాయి స్వయంగా తెలుసుకుని పరిష్కార మార్గాలపై నివృత్తిలో భాగంగా సంగారెడ్డి జిల్లా హత్నూర మండల్ బోర పట్ల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంటును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం నర్సాపూర్ మండలం రుస్తుంపేట, లింగాపూర్ గ్రామాలలో సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మిషన్ భగీరథ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేస్తూ త్రాగునీటిని శుద్ధి చేస్తూ సరఫరా చేయాలని సంగారెడ్డి జిల్లా హత్నూర మండల్ బోర పట్ల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంటు ద్వారా నర్సాపూర్ నియోజకవర్గంతో 496 గ్రామాలకు నీటి సరఫరా చేయడం జరుగుతుందని, నీటి సరఫరా లో ఎలాంటి అవాంతరాలు జరగకుండా చర్యలు చేపట్టాలని ప్రస్తుతం గ్రామాలకు అందుతున్న ,త్రాగు నీటి సరఫరా కోసం సమృద్ధిగా నీరు అందుబాటులో ఉన్నందున శుద్ధి చేసిన మిషన్ భగీరథ ద్వారానే ఇంటింటికి త్రాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామాల్లో, పట్టణాల్లోనూ చివరి నివాస ప్రాంతం వరకు నీరు చేరేలా చూడాలన్నారు.సంక్షోభ సమయంలోనే మన పని తీరు పరీక్షకు గురవుతుందని,చెప్పారుస్థానికంగా ఉన్న ఇతర నీటి వనరులు వినియోగించాలని ఆయన తెలిపారు. వ్యవసాయ ఆధారిత బోర్ వెల్స్ ఎన్ని ఉన్నాయో గుర్తించి సిద్ధం చేసుకోవాలని అన్నారు మిషన్ భగీరథలో అందుబాటులో ఉన్న అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇతర సాంకేతిక సిబ్బంది షిఫ్టుల వారిగా 24 గంటలు పని చేస్తూ డిమాండ్ మేరకు అవసరమైన నీరు గ్రామీణ ప్రాంతాలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో ప్రతి ఇంటికి ప్రణాళిక బద్ధంగా నీటి సరఫరా చేయాలని , వివరించారుఅనంతరం లింగాపూర్ రుస్తుంపేట గ్రామంలోఇంటింటికి తిరిగి తాగునీటి కొరత ఏమైనా ఉన్నదా మిషన్ భగీరథ నీరు ఏ సమయంలో వస్తుంది , గ్రామంలో ప్రజలను నీటిసరఫరా తీరును అడగగా ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.అంతకు ముందు కలెక్టర్ ఓవర్హెడ్ ట్యాంకులను, బోర్ల ను పరిశీలించి నీరు ప్రజలకు తగినంతగా సరఫరా చేస్తున్నారా అని కార్యదర్శులను అడిగితెలుసుకున్నారు. మిషన్ భగీరథ తాగునీటి సరఫరా అనివార్య కారణాల వలన నిలిచిపోతే ప్రత్యామ్నాయంగా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. నీటి సరఫరా లో ఎదురయ్యే చిన్న చిన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిష్కరించాలని అన్నారు. త్రాగునీటి సరఫరాలో ఏర్పడే ఇబ్బందులు వెంటనే తెలియజేయాలని, సమస్య తీవ్రత పెరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారుస్థానికంగా ఉన్న నీటివనరులు, బోరు బావులను తక్షణమే మరమ్మతులు చేయించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, మండల పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో ప్రతిరోజు పర్యటించి సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. నీటి ఇబ్బందులు రాకుండా పక్కా ప్రణాళికతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈ .ఈ కమలాకర్, ఇంట్రా ఈ .ఈ సంపత్ కుమార్ నర్సాపూర్ ఎంపీడీవో మధులత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకుపుస్తె మెట్టెలు బహుకరించిన ప్రముఖ సంఘ సేవకులు జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత బండారి సంతోష గంగాధర్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** మెదక్ జిల్లా శివంపేట్ మండల్ తాళ్లపల్లి తండా గ్రామానికి చెందిన శ్రీ గూగ్లోత్ పద్మ-శంకర్ నాయక్ కూతురు అనిత (కావ్య) వివాహానికి పుస్తె మెట్టెలు బహుకరించడం జరిగింది పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎంతోమంది ఆడపిల్లల పెళ్లిళ్లకు తోబుట్టు అన్నయ్యగా నిలిచిన ప్రజా నాయకుడు. నిత్యం ప్రజలలో ఉంటున్న ప్రజానాయకుడు ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు మన బండారి గంగాధర్ ఈ కార్యక్రమంలో బిజిఆర్ యువసేన అధ్యక్షుడు కుమ్మరి నాగరాజు కానిస్టేబుల్ సూరి విద్యా కమిటీ చైర్మన్ పిల్లి మధు బండారి ప్రవీణ్ పెద్దపులి సతీష్ సంతోష్ బండారి క్రాంతి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కిన మాదాపూర్ ఎస్ఐ రంజిత్





**శెరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితుడి వద్ద లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులలు రెడ్ హ్యాండెడ్ గా చిక్కిన సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో జరిగింది. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పై ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించగా ఎస్ఐ రంజిత్ రెడ్ హ్యాండెడ్ గా రూ. 20 వేలు లంచం తీసుకుంటడగా ఏసీబీ అధికారులకు చిక్కారు. అలాగే రైటర్ విక్రమ్ ను కూడా ఏసీబీ అదుపులోకి తీసుకొని విచారించారు. న్యాయం తమకు అన్యాయం జరిగిందని, న్యాయం న్యాయం చేయాలంటూ పోలీసు స్టేషన్ కు వచ్చిన బాధితుడి నుండి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఏ ఎస్సై రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు.మాదాపూర్ పోలీస్ స్టేషన్లో ఓ సెక్టార్ ఎస్సైగా పనిచేస్తున్న రంజిత్ వద్దకు ఓ బాధితుడు ఇటీవల తనకు న్యాయం చేయాలంటూ వచ్చాడు. అయితే కొంత మొత్తంలో డబ్బులు ఇస్తేనే పని జరుగుతుందని తెలియజేశాడు. అప్పటికే కొంత మొత్తంలో డబ్బులు ముట్ట చెప్పిన బాధితుడు శనివారం మిగతా డబ్బులను ఎస్సై రంజిత్ సూచనల మేరకు రైటర్ విక్రమ్ కు ఇస్తుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై రంజిత్, రైటర్ విక్రమ్ ను ఏసీబీ అధికారులు విచారిస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉపక్రమించినట్ల లేదా అనుసరించినట్ల జెడ్పి చైర్మన్ పుట్ట మధు



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని డివిజన్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో జన సంద్రం ఉన్న అంబేద్కర్ కూడలిలో రైతులకు సాగునీటి ఎద్దడి ఉన్నదని ఎండ తీవ్రత ఉన్నా కూడా రైతులకు మాయ మాటలు చెప్పి ప్రలోభాలకు గురిచేసి అష్టదిగ్బంధం చేసినాడు గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే గ్లోబల్ వార్మింగ్ తోటి రైతులకు అష్ట కష్టాలు సంభవించినాయి. ఇట్టి విషయము అవగాహన లేమి తోటి నేటి ప్రభుత్వం ప్రభుత్వం పై దుమ్మెత్తి పోయడం ఎంతవరకు సమంజసం. రైతుల పైన ప్రేమ పుట్టుక వస్తుందంటే వడ్ల కొనుగోలు కేంద్రాలలో గత ప్రభుత్వం రైతుల పట్ల ఎంత అవినీతి జరిగిందో అప్పుడు అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోని జెడ్పి చైర్మన్ ఇప్పుడు ధర్నాలు రాస్తారోకోలు నిరసనలు సభలు సమావేశాలు ఎన్నికల నియామ వాళ్ళని ఉల్లంఘించి రైతుల మెప్పు కోసం చేస్తున్నారు ఇలాంటి పరిస్థితులలో రైతులు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వమును రైతుల పట్ల అనుసరిస్తున్న విధి విధానాలను అర్థం చేసుకొని వ్యవహరించాలని పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉన్నందున రైతులు నియమా వాలిని పాటించాలని అధికారులు తెలియజేస్తున్నారు.


## మాదాపూర్ కేబుల్ బ్రిడ్జి పై ఘోరం





**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ట్రాఫిక్ రద్దీగా ఉండే కేబుల్ బ్రిడ్జిపై సెల్ఫీలు దిగడం ప్రాణాంతకంగా మారుతుంది. ఇందుకోసం పోలీసులు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇవ్వడం లేదు. ఫలితంగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయి.కేబుల్ బ్రిడ్జిపై అర్ధరాత్రి జరిగిన ఘటనలో ఒక యువకుడు ప్రాణాలు కోల్పోగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయ. మాదాపుర్ పోలిస్ స్టేషన్ పరిధిలో రాత్రి 12.30 గంట సమయంలో మాదాపూర్ కేబుల్ బ్రిడ్జిపై ఈ ఘటన చోటుచేసుకుంది.హిట్ అండ్ రన్ ఘటన సర్వత్రా ఆందోళన కలిగిస్తున్నాయి.కేబుల్ బ్రిడ్జి పై ఫోటోలు దిగుతున్న ఇద్దరు యువకులు అనిల్,అజయ్ లను వేగంగా వచ్చిన ఇన్నోవా కారు ఢీకొట్టింది. అనిల్ శరీరం పై నుంచి కారు దూసుకుపోయింది. మరో వ్యక్తి అజయ్ స్వల్ప గాయాలయ్యాయి.ఈ ఘటనలో అనిల్ ను పోలీస్ వాహణంలోనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.ప్రమాదానికి కారణమైన ఇన్నోవా కారు నెంబర్ ఏపీ 28 డి వి 7999 ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కారు యజమాని వెంకట్ రెడ్డి వద్ద కారు తీసుకొని నడిపించిన వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మద్యం తాగి వాహనం నడిపించారా లేదా రక్త నమూనాలు పరీక్షించిన తర్వాతే తెలుస్తుందని ఇన్స్పెక్టర్ మల్లేష్ చెప్పారు. కేబుల్ బ్రిడ్జి పై సెల్ఫీలు నిషేదించినట్లు ఇన్స్పెక్టర్ మల్లేష్ చెప్పారు.ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. కేబుల్ బ్రిడ్జి వంతెన పై నడిరోడ్డు మీద వాహనాలు నిలిపి ఉంచడం, సెల్ఫీలు దిగడం పూర్తిగా నిషేదించాం. ఇందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.బ్రిడ్జి వంతెనకు ఇరువైపులా ఉన్న గోడ ఎత్తు పెంచాలని జిహెచ్ఎంసి అధికారులకు కోరామన్నారు. ఎత్తు పెంచడం వలన బ్రిడ్జి పైనుంచి దూకి ఆత్మహత్యలు నివారించడంతోపాటు సెల్ఫీలు తీసుకునే సమస్య తీరుతుందని అన్నారు.మాదాపూర్ కేబుల్ బ్రిడ్జి ఆత్మహత్యలకు కేంద్రంగా మారుతుంది. ఇందుకోసం ప్రత్యేక చర్యలు చేపడతామని ఇన్స్పెక్టర్ వివరించారు.

# పూలను వండుదాం..





క్యాలీ ఫ్లవర్ పువ్వులు వెన్నముద్దల్లా ఉంటాయి. సరిగ్గా వండితే గొంతులోకి రుచిగా జారుతాయి. తెలుగువారి వంట గదుల్లోకి లేటుగా వచ్చినా లేటెస్ట్ రెసిపీతో ఎప్పటికప్పుడు తన రుచిని చాటుకుంటూనే ఉంది ఈ పువ్వు. ఫైబర్ ఎక్కువగా ఉండే క్యాలీ ఫ్లవర్ ఆరోగ్య ప్రియుల పట్టికలో మొదటి వరుసలో ఉండాలి. ఈ ఫ్లవర్ ఫ్లేవర్స్‌ని ఎంజాయ్ చేయండి.

**పాప్‌కార్న్ క్యాలీఫ్లవర్ :** కావలసినవి: పంచదార– 4 టీ స్పూన్లుబీ ఉప్పు – టీ స్పూనుబీ కారం – టీ స్పూనుబీ పసుపు – టీ స్పూనుబీ ఉల్లి పొడి – అర టీ స్పూనుబీ వెల్లుల్లి పొడి – అర టీ స్పూనుబీ క్యాలీఫ్లవర్ – చిన్న పువ్వుబీ కుకింగ్ స్ప్రే – తగినంతబీ (ఇందులో పదార్థాలు సూపర్ మార్కెట్లలో కాని బేకరీలలో కాని దొరుకుతాయి).

**తయారీ:**ముందుగా అవెన్‌ను 400 డిగ్రీల ఫారెన్‌హీట్ దగ్గర వేడి చేసుకోవాలి బేకింగ్ షీట్ మీద అల్యూమినియం ఫాయిల్ వేయాలి ఒక పాత్రలో పంచదార, ఉప్పు, కారం, పసుపు, ఉల్లి పొడి, వెల్లుల్లి పొడి వేసి బాగా కలపాలి క్యాలీఫ్లవర్‌ను చిన్న చిన్న ముక్కలుగా తరిగి వేడి నీళ్లలో శుభ్రంగా కడిగి తడిపోయే వరకు నీడలో ఆరబెట్టాలి బేకింగ్ షీట్ మీద క్యాలీ ఫ్లవర్ తరుగు పల్చగా పరవాలి కుకింగ్ స్ప్రేను



అన్నిటి మీద తేలికగా స్ప్రే చేయాలి కలిపి ఉంచుకున్న మసాలాను వీటి మీద చల్లాలి సుమారు 30 నిమిషాలు అవెన్‌లో ఉంచి తీసి వేడివేడిగా అందించాలి.

**ఆలూ గోబీ :** కావలసినవి: నూనె – టేబుల్ స్పూనుబీ జీలకర్ర – టీ స్పూనుబీ వెల్లుల్లి రేకలు – 4బీ అల్లం తురుము – టీ స్పూనుబీ బంగాళ దుంపలు –2 (ఉడికించి తొక్క తీసి, పెద్ద పెద్దబీ ముక్కలుగా కట్ చేయాలి)బీ పసుపు – అర టీ స్పూనుబీ మిరప కారం – అర టీ స్పూనుబీ జీలకర్ర పొడి – టీ స్పూనుబీ కరివేపాకు – 2 రెమ్మలుబీ ఉప్పు – తగినంతబీ క్యాలీఫ్లవర్ – చిన్నది (1)బీ కొత్తిమీర తరుగు – టీ స్పూను.

**తయారీ:** బాణలిలో నూనె వేడయ్యాక జీలకర్ర, వెల్లుల్లి రెబ్బలు, అల్లం తురుము వేసి వేయించాలి బంగాళ దుంప ముక్కలు వేసి బాగా కలపాలి పసుపు, కారం, జీలకర్ర, గరం మసాలా, ఉప్పు, కరివేపాకు, ఆరేడు నిమిషాలు మధ్యమధ్యలో కలుపుతుండాలి

క్యాలీ ఫ్లవర్, కొత్తిమీర తరుగు జత చేసి బాగా కలపాలి మూత పెట్టి పది నిమిషాలు ఉడికించి దింపేయాలి.

**క్యాలీఫ్లవర్ ఆవకాయ** కావలసినవి: క్యాలీఫ్లవర్ తరుగు – మూడు కప్పులుబీ ఆవాలు – ఒకటిన్నర టీ స్పూన్లుబీ మెంతులు – అర టేబుల్ స్పూనుబీ నిమ్మరసం – 2 టేబుల్ స్పూన్లుబీ కారం – 100 గ్రా.బీ నువ్వుపప్పు నూనె – పావు కేజీబీ పసుపు – పావు టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ వెల్లుల్లి రెబ్బలు – 10.

**తయారీ:**ముందుగా క్యాలీఫ్లవర్‌ను శుభ్రంగా కడగాలి ఉప్పు జత చేసిన నీళ్లు గోరు వెచ్చని నీళ్లలో క్యాలీఫ్లవర్ తరుగును సుమారు పది నిమిషాలు ఉంచాక, నీళ్లను వడకట్టాలి తడి పూర్తిగా పోయేవరకు క్యాలీఫ్లవర్‌ను నీడలో ఆరబెట్టాలి బాణలిలో నూనె పోసి కాగాక,



క్యాలీఫ్లవర్ తరుగు వేసి సన్న మంట మీద సుమారు ఐదు నిమిషాలు వేయించి, నూనె తీసి పక్కన ఉంచాలి (నూనెలోనే ఉంచితే ముక్కలు మెత్తబడిపోతాయి)

బాణలిలో నూనె లేకుండా మెంతులు వేయించి, చల్లారాక పొడి చేసి పక్కన ఉంచుకోవాలి ఆవాలను ఎండబెట్టి, మిక్సీలో వేసి మెత్తగా పొడి



చేయాలి పెద్ద పాత్రలో క్యాలీఫ్లవర్ ముక్కలు, పక్కన ఉంచిన నూనె వేసి కలపాలి ఆవ పొడి,



మెంతి పొడి, కారం, ఉప్పు, పసుపు, మెత్తగా చేసిన వెల్లుల్లి వేసి బాగా కలపాలి నిమ్మరసం వేసి మరోమారు కలపాలి తడి లేని జాడీలో నిల్వ చేసుకోవాలి (ఫ్రిజ్‌లోఉంచితే నెల రోజుల వరకు నిల్వ ఉంటుంది విడిగా ఉంచితే 15 రోజులు మాత్రమే నిల్వ ఉంటుంది)

వేడివేడి అన్నంలో, కమ్మటి నెయ్యితో క్యాలీఫ్లవర్ ఆవకాయ అందిస్తే రుచిగా ఉంటుంది.

**ఉల్లిపాయ క్యాలీఫ్లవర్ సూప్** కావలసినవి: రౌండ్ బ్రెడ్ – 1 స్లైసుబీ వెన్న – 2 టేబుల్ స్పూన్లు (కరిగించాలి) సూప్ కోసంబీ ఉల్లి తరుగు – కప్పుబీ క్యాలీఫ్లవర్ తరుగు – కప్పుబీ వెల్లుల్లి రెబ్బలు –2 (సన్నగా తరగాలి)బీ బటర్ లేదా ఆలివ్ ఆయిల్ – 2 టేబుల్ స్పూన్లుబీ మైదా పిండి – టేబుల్ స్పూనుబీ ఉడికించిన కూరగాయల నీళ్లు (వెజిటబుల్ స్టాక్) – 2 కప్పులుబీ పాలు– కప్పు (చిక్కటివి)బీ కుంకుమ పువ్వు – చిటికెడుబీ ఉప్పు – తగినంతబీ మిరియాల పొడి – 2 టీ స్పూన్లు.

**బ్రెడ్ బౌల్ తయారీ:** బ్రెడ్ పై భాగంలో గుండ్రంగా కట్ చేసి బౌల్ మాదిరి చేసుకోవాలి కరిగించిన బటర్‌ను బ్రెడ్ లోపలి భాగమంతా పూతలా పూయాలి అవెన్‌ను 350 డిగ్రీల దగ్గర ప్రీహీట్ చేసి, బ్రెడ్ బౌల్స్‌ను సుమారు 20 నిమిషాలు బేక్ చేయాలి.



సూప్ తయారీ: పాన్‌లో బటర్ లేదా ఆలివ్ ఆయిల్‌ను వేడి చేసి వెల్లుల్లి రెబ్బలు వేసి కొద్ది సేపు వేయించాలిఉల్లి తరుగు, క్యాలీఫ్లవర్ తరుగు జత చేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి మైదా పిండి వేసి బాగా కలపాలి వెజిటబుల్ స్టాక్ జత చేసి బాగా కలపాలి పాలలో కలిపిన కుంకుమ పువ్వు, ఉప్పు, మిరియాల పొడి వేసి బాగా కలిపి, మరిగాక సన్నని మంట మీద సుమారు పది నిమిషాలు ఉంచితే సూప్ బాగా చిక్కబడుతుంది సూప్‌ను బ్రెడ్ బౌల్స్‌లో వేసి వేడివేడిగా అందించాలి. (బ్రెడ్ బౌల్స్ అవసరం లేదనుకుంటే, మామూలు పాత్రలో సూప్ సర్వ్ చేసుకోవచ్చు).

**క్యాలీఫ్లవర్ పరాఠా** కావలసినవి: క్యాలీఫ్లవర్ – చిన్నది (1)బీ పచ్చి మిర్చి ముద్ద – టీ స్పూనుబీ ధనియాల పొడి – టీ స్పూనుబీ ఉప్పు –తగినంతబీ నూనె –తగినంతబీ గోధుమపిండి – 3 కప్పులు.

**తయారీ:**ముందుగా క్యాలీఫ్లవర్‌ను చిన్నచిన్న ముక్కలుగా కట్‌చేసి, గోరువెచ్చని నీటిలో పది నిమిషాలు ఉంచి తీసేయాలి తగినన్ని నీళ్లు, ఉప్పు జత చేసి మెత్తగా ఉడికించాలి

పెద్ద పాత్రలో గోధుమ పిండి, ఉడికించిన క్యాలీఫ్లవర్, పచ్చి మిర్చి ముద్ద, ధనియాల పొడి, ఉప్పు వేసి చపాతీలా కలపాలి (అవసరమనుకుంటేనే నీళ్లు జత చేయాలి) పెద్ద నిమ్మకాయ పరిమాణంలో ఉండలు చేసి పక్కన ఉంచాలి ఒక్కో ఉండను పరాఠాలా జాగ్రత్తగా ఒత్తి, పెనం మీద వేసి రెండు వైపులా నూనె వేసి కాల్చాలి కుర్మాతో కాని, పెరుగుతో కాని తింటే రుచిగా ఉంటాయి.

**క్యాలీ ఫ్లవర్ 65 :** కావలసినవి: క్యాలీఫ్లవర్ – 1 (మీడియం సైజుది)బీ కరివేపాకు – 3 రెమ్మలుబీ మైదా పిండి – 2 టేబుల్ స్పూన్లుబీ బియ్యప్పిండి – 1 టేబుల్ స్పూనుబీ కార్న్ ఫ్లోర్ – 1 టేబుల్ స్పూనుబీ మిరప కారం – 2 టీ స్పూన్లుబీ గరం మసాలా – ఒక టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ పసుపు – పావు టీ స్పూనుబీ అల్లం వెల్లుల్లి ముద్ద – రెండు టీ స్పూన్లుబీ నూనె – వేయించటానికి తగినంత.

**తయారీ:** ఒక పాత్రలో మైదా పిండి, బియ్యప్పిండి, కార్న్ ఫ్లోర్, మిరప కారం, గరం మసాలా, ఉప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద వేసి కొద్దిగా నీళ్లు జత చేసి కలపాలి క్యాలీఫ్లవర్‌ను శుభ్రం చేసి, చిన్న చిన్న ఫ్లవర్స్‌లా వచ్చేలా విడదీయాలి ఒక పాత్రలో నీళ్లు, పసుపు, కొద్దిగా ఉప్పు వేసి స్టౌ మీద ఉంచి కొద్దిగా వేడయ్యాక, విడదీసిన క్యాలీఫ్లవర్‌ను అందులో వేసి కొద్దిసేపు ఉడికించి తీసేసి, కలిపి ఉంచుకున్న పిండి మిశ్రమానికి జత చేయాలి స్టౌ మీద బాణలిలో నూనె కాగాక, కొద్దికొద్దిగా తీసుకుంటూ నూనెలో వేసి బాగా వేగాక, పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి కరివేపాకుతో అలంకరించి వేడివేడిగా సర్వ్ చేయాలి అన్నం, చపాతీలలోకి మాత్రమే కాదు, స్నాక్‌లా తిన్నా కూడా రుచిగా ఉంటుంది.

**క్యాలీ ఫ్లవర్ బోండా** కావలసినవి: క్యాలీ ఫ్లవర్ – అర కేజీ (చిన్న చిన్న పువ్వులుగా విడదీసుకోవాలి)బీ సెనగ పిండి – పావు కేజీబీ బియ్యప్పిండి – 50 గ్రా.బీ పచ్చి మిర్చి – 7బీ మిరప కారం – అర టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ నూనె – 2 టేబుల్ స్పూన్లు (పిండి కలుపుకోవటానికి)బీ జీలకర్ర – అర టీ స్పూనుబీ కొత్తిమీర తరుగు – 2 టేబుల్ స్పూన్లుబీ బేకింగ్ సోడా – పావు టీ స్పూనుబీ నీళ్లు – తగినన్నిబీ నూనె – వేయించడానికి తగినంత.

**తయారీ:** పచ్చి మిరపకాయలను శుభ్రంగా కడిగి మిక్సీలో వేసుకుని మెత్తగా చేసుకోవాలి జీలకర్ర



జత చేసి మరోమారు మిక్సీ పట్టి, ఒక ప్లేటులోకి తీసుకోవాలి క్యాలీఫ్లవర్ తరుగును ఉప్పు వేసిన గోరు వెచ్చని నీళ్లలో శుభ్రంగా కడిగి, మంచినీళు జత చేసి, స్టౌ మీద ఉంచి, కొద్దిగా ఉడికించాలి ఒక పాత్రలో సెనగ పిండి, బియ్యప్పిండి, ఉప్పు వేసి బాగా కలపాలి నూనె జత చేసి మరోమారు ఉండలు లేకుండా బాగా కలపాలి తగినన్ని నీళ్లు జత చేసి బజ్జీల పిండిలా కలుపుకోవాలి మిరప కారం, పచ్చిమిర్చి ం జీలకర్ర మిశ్రమం జత చేసి మరోమారు కలపాలి చివరగా కొత్తిమీర జత చేసి మరోమారు కలిపి, మూత పెట్టి, అరగంటసేపు పక్కన ఉంచాలి స్టౌ మీద బాణలిలో నూనె వేసి కాగనివ్వాలి కలిపి ఉంచుకున్న పిండికి బేకింగ్ సోడా జత చేయాలి కొద్దిగా ఉడికించుకున్న క్యాలీఫ్లవర్ ముక్కలను బొండాల మాదిరిగా పిండిలో ముంచుతూ నూనెలో వేయాలి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించి, పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి సాస్, కెచప్, చట్నీలతో సర్వ్ చేయాలి.(నూనెలో వేయించినవి తిన్న తరవాత మజ్జిగ తాగితే మంచిది. నూనె పదార్థాలకు మజ్జిగ విరుగుడుగా పనిచేస్తుంది)

**గోబీ మంచూరియా :** కావలసినవి: క్యాలీఫ్లవర్ – 1బీ మైదా పిండి – కప్పుబీ కార్న్ ఫ్లోర్ – కప్పుబీ పచ్చి మిర్చి – 6బీ అల్లం తురుము – టీ స్పూనుబీ వెల్లుల్లి ముద్ద – టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ ఉల్లి తరుగు – కప్పుబీ ఉడికించిన బఠాణీ – కప్పుబీ సోయా సాస్ – టీ స్పూనుబీ అజినమోటో– అర టీ స్పూనుబీ నూనె– డీప్ ఫ్రైకి సరిపడాబీ ఉల్లికాడల తరుగు – పావు కప్పు.

**తయారీ:** ముందుగా క్యాలీఫ్లవర్‌ను శుభ్రంగా నీళ్లతో కడిగి చిన్నచిన్న ముక్కలుగా కట్ చేసి కొద్దిగా ఉడికించాలి మిక్సీలో పచ్చిమిర్చి,



అల్లం, వెల్లుల్లి వేసి మెత్తగా చేయాలి

పెద్ద పాత్రలో క్యాలీ ఫ్లవర్ తరుగు, అల్లం వెల్లుల్లి పచ్చిమిర్చి ముద్ద, ఉడికించిన బఠాణీ, ఉల్లి తరుగు, ఉప్పు వేసి బాగా కలపాలి

కార్న్‌ఫ్లోర్, మైదా పిండి వేసి పకోడీల పిండిలా కలపాలి (నీళ్లు పోయకూడదు)

బాణలిలో నూనె కాగాక క్యాలీఫ్లవర్ మిశ్రమాన్ని చిన్న చిన్న మంచూరియాలుగా వేసి దోరగా వేయించి కిచెన్ న్యాప్‌కిన్ మీదకు తీసుకోవాలి వేరొక బాణలిలో కొద్దిగా నూనె వేసి కాగాక వెల్లుల్లి రెబ్బలు, అల్లం తురుము, పచ్చి మిర్చి తరుగు, ఉల్లి కాడల తరుగు వేసి వేయించాలి తయారైన మంచూరియాలను వేసి అన్నీ కలిసేలా కలుపుతుండాలి

చిన్న గిన్నెలో కొద్దిగా కార్న్‌ఫ్లోర్, తగినన్ని నీళ్లు వేసి పల్చగా పిండి కలిపి, బాణలిలోని మంచూరియాల మీద వేసి కలపాలి సోయాసాస్, అజినమోటో వేసి మరోమారు కలిపి రెండు నిమిషాలలో దింపేసి, టొమాటో సాస్‌తో సర్వ్‌చేయాలి.



# అజర్‌బైజాన్ - అర్మేనియా సంఘర్షణ

## 3వ ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందా....!


1988లో రష్యా విడిపోయిన తరువాత ఏర్పడిన రెండు స్వతంత్ర దేశాలైన అజర్‌బైజాన్ మరియు అర్మేనియా (ఆర్ట్సాక్ రిపబ్లిక్‌తో కలిసి)ల మధ్య వివాదాస్పద 'నగోర్నో – కరాబఖ్' సరిహద్దుల్లో ఆనాడు ప్రారంభమైన భీకర సైనిక సంఘర్షణ నేటి వరకు జరుగుతూనే ఉన్నది. ప్రస్తుతం అజర్‌బైజాన్ (దేశ జనాభా ఒక కోటి) పక్షాన టర్కీ, సిరియన్ ఆర్మీ, ఇరాన్ మరియు ఇజ్రాయిల్ దేశాలు అండగా నిలిచాయి. అదే విధంగా అర్మేనియా (దేశ జనాభా 3 లక్షలు) పక్షాన రష్యా మరియు సిరియన్ అర్మేనియన్లు అండగా ఉన్నారు. దీర్ఘకాలంగా రెండు దేశాల మధ్య సరిహద్దు వివాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల 27 సెప్టెంబర్ 2020 నుండి తీవ్ర ఘర్షణ మరోసారి నగోర్నా – కరాబఖ్ సరిహద్దు వద్ద ప్రారంభమైంది. యుద్ధ వాతావరణం తీవ్రరూపం దాల్చగా రెండు పక్షాలు వారి వారి దేశాల్లో మార్షల్ చట్టం అమలు చేస్తూ కర్ఫ్యూ విధించడం సంఘర్షణ తీవ్రతను తెలియజేస్తున్నాయి. ఈ విషమ పరిస్థితిని గమనిస్తున్న ఐక్యరాజ్యసమితి రెండు దేశాలు సంఘర్షణ మార్గాన్ని వీడి, చర్చలను జరుపాలని సూచిస్తున్నది. నేడు అర్మేనియాలో 65,000 సైనికబలం మరియు అజర్‌బైగాన్‌లో 66,950 సైనికబలం ఉన్నది. 1988 నుండి నేటి వరకు ఇరుపక్షాలలో కలుపుకొని 40,000 వరకు ప్రాణ నష్టం జరగడం విచారకరం. ఈ తీవ్ర సంఘర్షణ వెనుక రష్యా – టర్కీ మరియు ఇరాన్ – ఇజ్రాయిల్‌ల మధ్యగల విభేధాల హస్తం కూడా ఉన్నదని అర్థం అవుతోంది. ఈ భీకర పోరులో రెండు దేశాలు అపార సైనిక నష్టాలను చవిచూచాయని తెలుతోంది. జూన్ 2020 నుండి రెండు పక్షాల మధ్య తీవ్ర యుద్ధం జరుగుతూ, అపార నష్టాలను మిగులుస్తోంది. ఇరు పక్షాలు హెవీ ఆర్టిలరీ, ఆర్మర్డ్ వార్‌ఫేర్, యుద్ధ ట్యాంకులు మరియు డ్రోన్ వార్‌ఫేర్‌లకు సర్వసన్నద్ధంగా ఉంచారని తెలుస్తున్నది. 27 సెప్టెంబర్ నుండి నేటి వరకు (04,అక్టోబర్) అజర్‌బైజాన్ మరియు అర్మేనియా పక్షం మధ్య భీకర పోరు జరుగుతూనే ఉంది. ఈ పోరులో అజర్‌బైగాన్ పక్షాన 2,290 మంది సైనికులు అమరత్వం పొందగా, 21 సాధారణ పౌరులు మరణించగా, 3,600 మంది గాయపడ్డారని అంచనా. దీనికి తోడుగా 247 యుద్ధ ట్యాంకులు, 13 యుద్ధ హెలీకాప్టర్లు, 11 ఎయర్ క్రాఫ్టులు, 39 ఆర్మడ్ ఎక్విప్‌మెంట్ ధ్వంసం అయ్యాయి. అర్మేనియా పక్షాన 2,300 సైనికులు ప్రాణ త్యాగం, 14 మంది సాధారణ పౌరుల మరణాలు జరిగాయి. వీరితో పాటు 200 ట్యాంకులు, 110 మిలటరీ వాహనాలు, 228 ఆర్టిలరీ వ్యవస్థలు, 5 ఆయుధ కేంద్రాలు, 50 ఆంటీ–ట్యాంక్ వెపన్స్ మరియు 300 వాయు రక్షణ వ్యవస్థలు ధ్వంసం కావచ్చని తెలుస్తోంది. 1994 నిర్ణయం ప్రకారం కాల్పుల విరమణతో యుద్ధ వాతావరణం తాత్కాలికంగా సద్దుమనిగింది. అర్మేనియా జనాభా అధికంగా ఉన్న నగోర్నో–కరాబఖ్ సరిహద్దు ప్రాంతం అంతర్జాతీయ గుర్తింపు ప్రకారం అజర్‌బైజాన్ భూభాగమే అయినప్పటికీ ప్రస్తుతం ఆర్ట్సాక్ రిపబ్లిక్ అదీనంలో ఉన్నది. ఈ భూభాగం కోసం మూడు దశాబ్దాలుగా రెండు దేశాల మధ్య సంఘర్షణలు తరుచుగా జరుగుతూనే ఉన్నాయి. ఐరాస అంతర్జాతీయ మధ్యవర్తిత్వం కూడా సమస్యకు సరైన పరిష్కారాన్ని చూపలేక పోయింది. కాలక్రమంలో పలు మార్లు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి 2016 మరియు జూన్ 2020ల్లో అజర్‌బైగాన్ – అర్మేనియా పక్షాల మధ్య సరిహద్దుల్లో తీవ్ర సంఘర్షణలు జరిగాయి. ఈ వివాదాలను ఆసరాగా చేసుకొని టర్కీ, సిరియా, ఇరాక్ మరియు గ్రీస్‌లు తమ స్వార్థ ప్రయోజనాలతో అగ్నికి ఆజ్యం పోస్తూనే ఉన్నాయి. అర్మేనియా దేశానికి పరోక్షంగా అమెరికా మద్దత్తు ఉందంటున్నారు.

ఈ దేశానికి ఆయుధ సరఫరా చేసే దేశాలుగా చైనా, ఇండియా, ఉక్రేన్, గ్రీస్, సెర్బియా, జోర్డన్‌లు ఉన్నాయి. అజర్‌బైగాన్‌కు ఆయుధ సరఫరా చేసిన దేశాలలో ఇజ్రాయిల్, టర్కీ, కెనడా, జెక్ రిపబ్లిక్, బెలారస్ లాంటివి ఉన్నాయి. అజర్‌బైజాన్ ముస్లిం దేశంగా మరియు అర్మేనియా క్రిస్టియన్ దేశంగా పేరును పొందాయి. పరిమాణంలో రెండు దేశాలు చాలా చిన్నవిగా కనిపించినప్పటికి, వీటి మధ్య భీకర పోరు ఇలాగే కొనసాగితే ప్రపంచ దేశాలు తటస్థ స్థితిని వీడి ఏదో ఒక పక్షం చేరాల్సి రావచ్చు.

అదే జరిగితే యుద్ధ తీవ్రత పెరుగుతూ, 3వ ప్రపంచ యుద్ధం జరిగే అవకాశం కొట్టిపారేయలేమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందిగ్ధ స్థితిలో అంతర్జాతీయ సమాజం, ముఖ్యంగా ఐరాస సకారాత్మక చొరవతో సరిహద్దు వివాదాలను పరిష్కరిస్తూ, విశ్వశాంతిని నెలకొల్పే ప్రయత్నాలు సఫలం చేయాలని ఆశిద్దాం.

# ముప్పు ముంగిట వన్యప్రాణులు

వన్యప్రాణులు ముప్పు ముంగిట మనుగడ సాగిస్తున్నాయి. వాటికి సహజ ఆవాసాలైన అడవులను స్వార్థపరులైన మనుషులు ఆక్రమించుకుంటూ ఉండటంతో అవి ఆవాసాన్నే కాదు, అర్ధంతరంగా ఆయువునూ కోల్పోతున్నాయి. గడచిన యాభయ్యేళ్ల కాలంలో భూమ్మీద మనుషుల జనాభా రెట్టింపును మించి పెరిగింది. ఇదే కాలంలో వన్యప్రాణుల జనాభా మూడింట రెండు వంతులకు పైగా తగ్గిపోయింది. కొన్ని జాతుల వన్యప్రాణులు పూర్తిగా కనుమరుగైపోయాయి. ఇంకొన్ని అంతరించిపోయే దశలోకి చేరుకున్నాయి. ఇదే రీతిలో వన్యప్రాణులు మరింతగా కనుమరుగైతే, పర్యావరణ సమతుల్యత దారుణంగా దెబ్బతిని, ఆ పరిస్థితి మనుషుల మనుగడకే ముప్పుగా మారే ప్రమాదం లేకపోలేదు.



వన్యప్రాణుల మనుగడకు సంబంధించి ఇటీవల విడుదలైన 'లివింగ్ ప్లానెట్ ఇండెక్స్' నివేదిక ఆందోళన కలిగించేదిగా ఉంది. వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ (డబ్ల్యూడబ్ల్యూఎఫ్) ఇంటర్నేషనల్, జువాలాజికల్ సొసైటీ ఆఫ్ లండన్ సహకారంతో 'లివింగ్ ప్లానెట్ ఇండెక్స్'%--%2020 తన నివేదికను రూపొందించింది. భూగోళంపై నివసించే సమస్త వన్యప్రాణులనూ ఇందులో లెక్కలోకి తీసుకోకపోయినా, వెన్నెముక గల 4000 వేల వన్యజంతువుల జాతులను పరిగణనలోకి తీసుకుంది. వీటి సంఖ్య 1970 నాటితో పోల్చితే 2016 నాటికి సగటున 68 శాతం మేరకు తగ్గిపోయింది. వ్యవసాయ విస్తరణ, అడవుల నరికివేత పెరగడం వల్లనే ఈ పరిస్థితి తలెత్తినట్లు 'లివింగ్ ప్లానెట్ ఇండెక్స్' వెల్లడించింది. కోట్లాది సంవత్సరాలుగా భూమిపై మనుగడ సాగిస్తున్న వన్యజీవులు కేవలం అర్ధశతాబ్ది వ్యవధిలోనే ఈ స్థాయిలో తగ్గిపోవడమంటే, ఈ పరిణామాన్ని రెప్పపాటు కాలంలో సంభవించిన మార్పుగా పరిగణించాలని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జనరల్ మార్కో లాంబెర్టిని అభిప్రాయపడ్డారు.

**బార్బరీ లయన్, బాక్ట్రియన్ ఒంటె**

**ఎందుకు ఈ పరిస్థితి..?** గడచిన అర్ధశతాబ్ది కాలం లోనే వన్యప్రాణుల సంఖ్య ఇంత దారుణంగా తగ్గిపోవడానికి కారణాలు చాలానే ఉన్నాయి. ఇదే కాలంలో మనుషుల జనాభా రెట్టింపును మించి పెరిగింది. మనుషుల వినిమయం అంతకు మించి పెరిగింది. డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇంటర్నేషనల్ చెబుతున్న ప్రకారం%--% భూమికి గల తన సహజ వనరుల పునరుత్పాదక శక్తితో పోలిస్తే, 1970 సంవత్సరానికి ముందు వరకు మానవుల పర్యావరణ అడుగుజాడలు తక్కువగానే ఉండేవి. అందువల్ల మనుషులు అటవీ సంపదను వాడుకుంటూ వచ్చినా, అప్పట్లో అంతగా ఇబ్బంది ఉండేది కాదు. ఇప్పుడైతే మనుషులు భూమికి గల సహజ వనరుల పునరుత్పాదన సామర్థ్యానికి మించి ఒకటిన్నర రెట్లు ఎక్కువగా సహజ వనరులను ఇష్టానుసారం వాడేసుకుంటున్నారు.

గడచిన యాభై ఏళ్లలో భారీగా పెరిగిన పరిశ్రమలు అడవులను, గడ్డిభూములను వ్యవసాయ క్షేత్రాలుగా మార్చేయడం గణనీయంగా పెరిగింది. దీనికి తోడు పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యం, తరచుగా అడవుల్లో చెలరేగుతున్న కార్చిచ్చులు వన్యప్రాణులను వేగంగా హరించేస్తున్నాయి. ప్రస్తుతం భూమిపైనున్న స్థలభాగంలో మూడోవంతు, మంచినీటి వనరుల్లో నాలుగింట మూడువంతులు కేవలం ఆహార ఉత్పాదన కోసమే వినియోగమవుతున్నాయి. మనుషులు మనుగడ సాగిస్తున్న భూమిపై ఈ పరిస్థితి ఉంటే, సముద్రాల పరిస్థితి మరీ దారుణంగా మారింది. సముద్రాల్లోని మత్స్యవనరులను మనుషులు వినియోగించుకోవాల్సిన దాని కంటే 75 శాతం అదనంగా వినియోగించుకుంటున్నారు.

**కరీబియన్ మాంక్ సీల్, టాస్మానియన్ టైగర్**

కొన్ని ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణం భూమిపైనున్న వన్యప్రాణులు కొన్ని ప్రాంతాల్లో మరింత వేగంగా కనుమరుగైపోతున్నాయి. ముఖ్యంగా మధ్య అమెరికా, దక్షిణ అమెరికా ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది. ఈ ప్రాంతాల్లో గడచిన యాభై ఏళ్లలో వన్యప్రాణుల సంఖ్య ఏకంగా 94 శాతం మేరకు తగ్గిపోయింది. ఇలాంటి పరిణామం కచ్చితంగా మన ప్రపంచంపై ప్రభావం చూపుతుందని లాంబెర్టిని హెచ్చరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తున్న నలభై స్వచ్ఛంద సంస్థలు, విద్యా పరిశోధన సంస్థలు వేర్వేరుగా జరిపిన అధ్యయనాల్లోని సమాచారాన్ని క్రోడీకరించుకుని, 'లివింగ్ ప్లానెట్' తన నివేదికలోని సమాచారాన్ని సవరించుకుని, ఇటీవలే దానిని విడుదల చేసింది. ఈ నివేదికను 'ద నేచర్' జర్నల్ ప్రచురించింది. ఇందులో వన్యప్రాణుల పరిరక్షణ కోసం ప్రపంచ దేశాలన్నీ తక్షణమే చేపట్టవలసిన చర్యలను కూడా సూచించింది. "ఈ పరిస్థితిపై మనం తక్షణమే స్పందించాలి. జీవ వైవిధ్యం నాశనమవుతున్న వేగంతో పోల్చుకుంటే, ప్రభుత్వాలు చేపడుతున్న చర్యల వల్ల మొదలైన జీవ వైవిధ్య పునరుద్ధరణ వేగం చాలా తక్కువగా ఉంటోంది. ఇక ఏమాత్రం జాప్యం చేసినా మానవాళి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. జీవ వైవిధ్యాన్ని తిరిగి యథాస్థితికి తీసుకురావాలంటే కొన్ని దశాబ్దాల కాలం పట్టవచ్చు" అని 'లివింగ్ ప్లానెట్' అధ్యయనంలో పాల్గొన్న పరిశోధకుడు డేవిడ్ లీక్లీర్ ఆందోళన వ్యక్తం చేశారు.

**వేటాడి చంపేస్తున్నారు** అరుదైన వన్యప్రాణులను సైతం వేటగాళ్లు వేటాడి చంపేస్తున్నారు. ఇదివరకటితో పోలిస్తే, మాంసం కోసం వన్యప్రాణుల వేట గత యాభయ్యేళ్లలో గణనీయంగా పెరిగింది. సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఏటా 60 లక్షల టన్నుల వన్యప్రాణుల మాంసం అక్రమ మార్కెట్లకు తరలుతోంది. కేవలం బ్రెజిల్‌లోని అమెజాన్ అడవుల నుంచి 2 వేల కోట్ల డాలర్ల (రూ.1.47 లక్షల కోట్లు) విలువ చేసే వన్యప్రాణుల మాంసం ఇతర దేశాలకు అక్రమంగా ఎగుమతి అవుతోంది. వ్యక్తిగత లగేజీల్లో దాచి ఇలా తరలిస్తుండగా పారిస్ ఎయిర్‌పోర్టులో ఏటా పట్టుబడే వన్యప్రాణుల మాంసం 260 టన్నుల వరకు ఉంటోంది. ఇక మిగిలిన అంతర్జాతీయ విమానాశ్రయాలకు, నౌకాశ్రయాలకు చేరుతున్న మాంసం ఏ పరిమాణంలో ఉంటుందో ఊహించుకోవాల్సిందే!

**ఇవి ఇప్పటికే అంతరించాయి** అడవుల నరికివేత, కార్చిచ్చులు, కాలుష్యం, వేట తదితర కారణాల వల్ల ఇప్పటికే చాలా వన్యప్రాణులు పూర్తిగా కనుమరుగై పోయాయి. గడచిన వందేళ్లలో దాదాపు 500 జాతులకు చెందిన జంతువులు, పక్షులు అంతరించిపోయాయి. గోల్డెన్ టోడ్ (బంగారు వన్నె కప్ప), రామచిలుకల జాతికి చెందిన కరోలినా పారాకీట్, కోడి జాతికి చెందిన హీత్ హెన్, కంగారు తరహా జాతికి చెందిన టాస్మానియన్ టైగర్, పెద్దపులుల్లో ఒక జాతి అయిన కాస్పియన్ టైగర్, కరీబియన్ మాంక్ సీల్, ఖడ్గమృగం జాతికి చెందిన వెస్టర్న్ బ్లాక్ రినో, పింటా ఐలాండ్ తాబేలు, సింహాల జాతిలో అరుదైన బార్బరీ లయన్, షోంబర్క్ జింకలు వంటివి గత వందేళ్లలోనే ఉనికిలో లేకుండా పోయాయి.

**క్లౌడెడ్ చిరుతపులి, పంగోలిన్** భారత్‌లో వన్యప్రాణుల పరిస్థితిగడచిన శతాబ్ద కాలంలో మన భారత్‌లో కూడా కొన్ని జంతువులు పూర్తిగా కనుమరుగైపోయాయి. వాటిలో చిరుత జాతికి చెందిన ఇండియన్ చీతా, అడవి దున్నల జాతికి చెందిన ఇండియన్ అరోక్, సుమత్రా ఖడ్గమృగాలు, శివాతెరియం (దీనిని శివుడి వాహనంగా భావించేవారు) వంటి భారీ జంతువులు సైతం అంతరించిపోయాయి. భారత్‌లో నెలకొన్న పరిస్థితులు వన్యప్రాణుల మనుగడకు నానాటికీ ప్రమాదకరంగా మారుతున్నాయి. వన్యప్రాణుల పరిరక్షణ కోసం ప్రభుత్వం 1972లో వన్యప్రాణుల పరిరక్షణ చట్టాన్ని అమలులోకి తెచ్చినా, మాంసం కోసం, జంతు శరీర భాగాల కోసం వన్యప్రాణుల వేట జరుగుతూనే ఉంది. చట్ట ప్రకారం వన్యప్రాణుల వేట, తరలింపు వంటి చర్యలను శిక్షార్హమైన నేరాలుగా పరిగణిస్తున్నా, వేటగాళ్లు వీటిని బేఖాతరు చేస్తూ, యధేచ్ఛగా వన్యప్రాణులకు ముప్పు తెచ్చిపెడుతున్నారు. జీవవైవిధ్యం గల దేశాల్లో భారత్ ఒకటి. ప్రపంచంలోని 6.5 శాతం వన్యప్రాణులు భారత్‌లోనే ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా గల స్తన్యజీవుల్లో 7.6 శాతం, పక్షిజాతుల్లో 12.6 శాతం భారత్‌లో కనిపిస్తాయి. భారత్‌లో ఎక్కువగా వేటగాళ్ల బారిన పడుతున్న వాటిలో పెద్దపులులు, ఖడ్గమృగాలు, ఏనుగులు, నక్షత్ర తాబేళ్లు వంటివి ఉంటున్నాయి. చర్మం కోసం, పంజా, గోర్లు, ఇతర శరీర భాగాల కోసం వేటగాళ్లు పెద్దపులులను వేటాడుతున్నారు. చైనీస్ సంప్రదాయ వైద్యంలో పెద్దపులి శరీర భాగాలకు విపరీతమైన గిరాకీ ఉంది. దంతాల కోసం ఏనుగులను, కొమ్ముల కోసం ఖడ్గమృగాలను పొట్టన పెట్టుకుంటున్నారు. వీటిని గృహాలంకరణలుగా వాడటంపై రకరకాల నమ్మకాలు ప్రచారం ఉండటంతో వీటికీ గిరాకీ ఎక్కువగానే ఉంటోంది. ఫెంగ్‌షుయి నమ్మకాల కారణంగా కొన్ని దేశాల్లో నక్షత్ర తాబేళ్లను పెంచుకుంటున్నారు. సాధారణంగా వీటిని సజీవంగానే విదేశాలకు తరలిస్తుంటారు చైనా, మలేసియా, ఇండోనేసియా వంటి దేశాల్లో పులులు, ఖడ్గమృగాల శరీర భాగాలకు విపరీతమైన గిరాకీ ఉండటంతో అక్రమ మార్గాల గుండా వీటిని తరలిస్తున్నారు. ఇదివరకటి కాలంలో అడవి జంతువుల వేట కోసం వేటగాళ్లు ఉచ్చులు, మామూలు తుపాకులు ఎక్కువగా వాడేవారు. ఇటీవలి కాలంలో భారీ జంతువులను వేటాడటానికి అధునాతనమైన తుపాకులతో పాటు కొందరు పశు వైద్యులు జంతువులకు శస్త్రచికిత్సలు చేసేటప్పుడు వాడే మత్తుమందులు, విషం సైతం వినియోగించి, జంతువులను మట్టుబెడుతున్నారని 'ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ ది కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయూసీఎన్) వెల్లడించింది. భారతీయ ఖడ్గమృగాలు (ఇండియన్ రినో) ఒకప్పుడు పాకిస్తాన్, భారత్, బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్ భూభాగాల్లో విరివిగా కనిపించేవి. ప్రస్తుతం వాటి సంఖ్య 2,500 లోపే ఉండటంతో అతి అరుదుగా మాత్రమే కనిపిస్తున్నాయి

# కొందరు బీఆర్ఎస్‌ను వీడినంత మాత్రాన నష్టమేం లేదు

- కార్యకర్తలు అధైర్యపడొద్దు
-అండగా మేమున్నాం
- ఈటెల, పట్నం కుటుంబాలు పదవుల కోసం రాజకీయాలు
- మల్కాజిగిరి ఎంపీగా రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకోసం అందరూ కలిసి కృషి చేయాలి
- నిజాంపేట్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**కుత్బుల్లాపూర్ (ప్రశ్న న్యూస్)** కొందరు నాయకులు బీఆర్ఎస్ పార్టీని వీడినంత మాత్రాన ఎలాంటి నష్టం ఉండబోదని, క్యాడర్, ప్రజలు మనవెంటే ఉన్నారని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఎన్ఎంసీ బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ అధ్యక్షతన నిజాంపేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ నాయకుల, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ప్రగతినగర్‌లోని శ్రీకృష్ణ గార్డెన్స్ లో జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, బిఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే 35 రోజులు మనకు ఎంతో కీలకమని, గత పదేళ్లలో చేపట్టిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రతి ఒక్కరికి వివరిస్తూ ప్రతి నాయకుడు ఇంటింటికి తిరుగుతూ ఓటర్లకు వివరించాలన్నారు. రెండు జాతీయ పార్టీలు ప్రజల బాగోగులు పట్టించుకోని వారు ఏ పనిచేయాలన్నా ఢిల్లీ నుంచి ఆదేశాలు రావాలన్నారు. రాష్ట్రాల అభివృద్ధి ప్రాంతీయ పార్టీలతోనే వేగవంతంగా జరుగుతుందని, దీనికి నిదర్శనం గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్దే సాక్ష్యమన్నారు. కొందరు నాయకులు బీఆర్ఎస్‌ను వీడినంత మాత్రాన పార్టీకి ఎలాంటి నష్టం ఉండబోదని, క్యాడర్ మనవెంటే ఉంటుందని, ముఖ్యంగా ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదిస్తారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు కూలుతుందో తెలియదన్నారు. రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం మనందరం కలిసికట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పదేళ్ల క్రితం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బురద మయమైన రోడ్లు, మంచినీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ లేకుండా అస్తవ్యస్తంగా ఉండేదని, గత పదేళ్ల కాలంలో ఎమ్మెల్యే వివేకానంద్ 6000 కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ఇప్పుడు కుత్బుల్లాపూర్ అంటే అభివృద్ధిలో నెంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు మేకల వెంకటేశం, బాలాజీ నాయక్, ఆగం రాజు, కాసాని సుధాకర్, రాఘవేందర్ రావు, రవి కిరణ్, రజిత రవికాంత్, జ్యోతి నరసింహారెడ్డి, బొర్ర దేవి చందు, శనిగల ప్రణయ ధనరాజ్ యాదవ్, గాజుల సుజాత, పైడి మాధవి, కొలన్ సునీల్ రెడ్డి, విజయలక్ష్మి సుబ్బారావు, కో-ఆప్షన్ సభ్యులు వీరేష్, చంద్రగిరి జ్యోతి సతీష్, మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, దుండిగల్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జస్వంత్, నాగేష్, బొబ్బ శ్రీనివాస్, శ్రీకర్ గుప్తా, నరసింహ రాజు, బిక్షపతి, స్టాలిన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, కొండా వేణుగోపాల్, మధుసూదన్, మురళి యాదవ్, రామకృష్ణ, కదరయ్య, కొలన్ సత్తిరెడ్డి, విజయ్ కుమార్, విజయ రవీంద్రబాబు, ఏనుగుల రాజశేఖర్ రెడ్డి, బిక్షపతి, అశోక్, ముత్యాలు, యూత్ అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, షేక్ ఖాన్, నబీ, సలీం, కుమార్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అర్పిత, నాయకురాలు నర్మదా, స్వర్ణ, రోహిణి, నాయకులు సాంబశివారెడ్డి, నీరుడు యాదగిరి, డి. స్వామి, అజయ్ వర్మ, దివాకర్ రెడ్డి, చంద్రయ్య, యూత్ నాయకులు ఆనంద్ రెడ్డి, కే.క్రిష్ణ, అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతినగర్‌లో "అనూ జ్యువెల్లర్స్" ప్రారంభం

-ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వివేక్



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్‌లోని శ్రీకృష్ణ గార్డెన్స్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన "అనూ జ్యువెల్లర్స్" షోరూంను శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ ఐదున్నర దశాబ్దాలుగా అందరి మన్నలను పొందుతూ వస్త్ర ప్రపంచంలో తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న అనుటెక్స్ నేడు అనూ జ్యువెల్లర్స్ పేరుతో బంగారు, వెండి ఆభరణాల రంగంలోకి అడుగు పెట్టిన అనతి కాలంలోనే 3వ బ్రాంచ్‌ను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, 20వ డివిజన్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, డివిజన్ అధ్యక్షులు స్టాలిన్ రెడ్డి, జశ్వంత్, సతీష్ రెడ్డి, ఎల్లయ్య, బిఆర్ఎస్ నాయకులు సాంబశివారెడ్డి, బొబ్బ శ్రీను, సాయికుమార్, వైఎస్, నీరుడి యాదగిరి, కొండారెడ్డి, యాదగిరి, అజయ్ చౌదరి, మహిళ అధ్యక్షురాలు అర్పిత, నాయకురాలు ఉప్పు శిల్ప, అనూ జ్యువెల్లర్స్ యాజమాన్యం పివిఎన్ రామకృష్ణ, పి.శ్రీనివాస్, పి.నాగేశ్వర్ రావు, రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జండా పండగ 44 సంవత్సరాలు



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఉదయము 8:30 నిమిషాలకు ధర్పల్లి అన్ని భూతులలో జెండాలు ఎగురవేసిన భూతు అధ్యక్షులు రెండు ఎంపీ సీట్లతోనే ప్రారంభమై ఇప్పుడు 400 సీట్లను కూడా అందుకునే స్థాయికి పార్టీ ఎదిగింది వచ్చే ఎన్నికల్లో 400 ఎంపీ సీట్లు గెలుచుకొని రికార్డు బ్రేక్ చేయడానికి రెడీగా ఉన్నరు కార్యకర్తలు అందరి తో కలిసి బిజెపి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం కావున ధర్పల్లి మండల భూత్ అధ్యక్షులు అందరు కూడా భారతీయ జనతా పార్టీ జెండాను ఎగర వేసి భారత్ మాతాకీ జై అంటూ నినదిస్తూ ఊరు ఊరునా వాడ వాడనా మారు మోగిపోయింది టిఫిన్ చర్చ కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షులు లొలం గంగారెడ్డి, చిలుక మహేష్, భాడిద రెడ్డి చెలిమెల నవీన్, కరక పెద్ద బాల్రెడ్డి, జ్ఞానేశ్వర్, శ్రీకాంత్, తాళ్ల రాము తదితరులు పాల్గొన్నారు

# నిజాంపేట్‌లో అక్షయపాత్ర హోటల్ ప్రారంభం





-ముఖ్య అతిథిగా హాజరైన కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** నిజాంపేట్‌లోని రాజేష్, సురేష్‌ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయపాత్ర హొటల్‌ను వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా ప్రారంభించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంచి రుచికరమైన నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు కస్టమర్లకు అందించి వారి మన్ననలు పొందాలని కొలన్ శ్రీనివాస్‌రెడ్డి నిర్వాహకులకు సూచించారు. అనంతరం కేఎస్సార్‌ను హొటల్ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీశైలం యాదవ్, వరగాని వాసు, ప్రవీణ్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతినగర్‌లో మజ్జిగ పంపిణీ కేంద్రంను ప్రారంభించిన కేఎస్సార్

వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లాడి మహేష్ గుప్తా, వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో ప్రగతినగర్‌లోని త్రీమంకీస్ జంక్షన్‌లో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రంను శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. మండుటెండల్లో ప్రజల దాహార్తిని దృష్టిలో ఉంచుకుని మజ్జిగ పంపిణీ కేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని మహేష్‌తో పాటు ఆయన మిత్రబృందంను కొలన్ శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు. భవిష్యత్‌లో మరెన్నో సేవాకార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నీరుమల్ల వెంకటేష్, రాజేందర్, నిజాం, వంశీ, కిషోర్, నాగేష్, మురళి, శ్రావణ్,పి.రాకేష్, లక్ష్మణ్, రాకేష్, పవన్, భరత్, ప్రశాంత్, రాంబాబు, మోరంపూడి శ్రీనివాస్, మేడ శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, చింతల శ్రీనివాస్, మారెడ్డి ప్రశాంత్, శ్రీరాంరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు చాలా పథకాలు తెచ్చింది చంద్రబాబే

- నారా భువనేశ్వరి

**నంద్యాల** నంద్యాలలో ఎస్.ఎన్ ఫంక్షన్ హాల్లో ముస్లిం మహిళలతో నారా భువనేశ్వరి మాట్లాడారు. పేద ప్రజలకు చాలా పథకాలు తెచ్చింది చంద్రబాబే. వైసీపీ ప్రభుత్వం వచ్చాక స్త్రీలపై అనేక దాడులు జరిగాయి. నంద్యాల అంటే గుర్తుకు వచ్చేది అబ్దుల్ సలామ్ కుటుంబం ఆత్మహత్య. వైసీపీ నాయకులు చేసే అరాచకాలు భరించలేక ఆత్మహత్య చేసుకున్నారు. చంద్రబాబు నాయడు మాట ఇస్తే మాట తప్పడని అన్నారు.నూనేపల్లేలో రైల్వే గేట్ అండర్ పాస్ వేస్తాననీ వెయ్యలేదు. టీడీపీ హయాంలో శ్రీశైలం ప్రాజెక్టు నుంచి రాయలసీమకి 80 టీఎంసీల నీళ్లు వదిలేవారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాయలసీమ ప్రజలకు నీరు కరువైంది. ఈ ప్రభుత్వంలో వైసిపి నాయకులు అధికంగా భూకబ్జాలకు పాల్పడ్డారు. టీడీపీ ప్రభుత్వం పదమూడు వేల టిడ్కో గృహాలు కట్టారని అన్నారు. టిడ్కో గృహాలను అర్హులైన పేద ప్రజలకు ఇవ్వకుండా వైసిపి నాయకులకు ఇచ్చుకున్నారు. టిడిపి ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత టిడ్కో గృహాలను అర్హులైన పేద ప్రజలకు చంద్రబాబు అందజేస్తారు. ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ అంటే తల ఎత్తుకొని చెప్పేవారు. పెట్టుబడులు పెట్టడానికి చాలా పెట్టుబడి సంస్థలు వచ్చేవి కానీ,ఇప్పుడు పెట్టుబడి సంస్థలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతున్నాయని అన్నారు.

# 4 నెలల్లో ఇంత దారుణమా...

**కరీంనగర్ :** తెలంగాణలో వ్యవసాయం సంక్షోభంలో ఉందని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 4 నెలల్లోనే ఈ దుస్థితి ఊహించలేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని తెలంగాణ భవన్ లో రైతు దీక్షలో ఆయన ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రటి ఎండలో ప్రజల్లోకి తిరిగితే.. సీఎం రేవంత్ రెడ్డి ఐపీఎల్ మ్యాచులు అంటూ తిరుగుతున్నారు. కాంగ్రెస్ హామీలను నమ్మి ప్రజలు మోసపోయారు. పాలిచ్చే బర్రెను పంపించి దున్నపోతును తెచ్చుకున్నామని ఆవేదన చెందుతున్నారు. రైతులకు రూ.500 బోనస్ ఇవ్వాలని అడిగితే ఎన్నికల కోడ్ ఉందని అంటున్నారు. చిత్తశుద్ధి ఉంటే సీఎం రేవంత్ ఎన్నికల కమిషన్ కు లేఖ రాయాలి. మేము కూడా ఉత్తరం రాస్తాం. కరువు వస్తే మమ్మల్ని తిడుతారా.? అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఏడాది 14 శాతం ఎక్కువ వర్షపాతం నమోదైంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు. కాంగ్రెస్ తెచ్చిన కరువు. మేడిగడ్డ నుంచి 200 క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయి. మేడిగడ్డలో పిల్లర్లు కుంగితే రిపేర్ చేయకుండా కేసీఆర్ ను బద్నాం చేస్తున్నారు.' అంటూ కేటీఆర్ మండిపడ్డారు.అప్పుడు వర్షాలు పడి పంటలు మునిగిపోయాయని మంత్రి శ్రీధర్ బాబు గగ్గోలు పెట్టారు. ఇప్పుడు వర్షాలు పడలేదని అంటున్నారు. ఎన్నికల ముందు రైతు బంధు కోసం రూ.7 వేల కోట్లు సిద్ధంగా పెట్టాం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆ డబ్బులు ఇవ్వొద్దని కాంగ్రెస్ ఆపింది.

ఇప్పుడు ఆ డబ్బులు ఏమయ్యాయో చెప్పాలి. తెలంగాణకు నీళ్లు రావాలంటే ఎత్తిపోతలే మార్గం. కాళేశ్వరం ప్రాజెక్టులో అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి బ్యారేజీలు నిర్మించాం. భారీ మోటార్లు పెట్టి గోదావరి నీళ్లు ఎత్తిపోశాం. ఇవాళ కూడా గోదావరిలో 2 వేల క్యూసెక్కుల నీళ్లు పోతున్నాయి. 300 పిల్లర్లు ఉన్న బ్యారేజీలో 2 పిల్లర్లు కుంగితే ప్రాజెక్ట్ మొత్తం కొట్టుకుపోయిందని దుష్ప్రచారం చేస్తున్నారు.'

అంటూ మండిపడ్డారు.'డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ ఇస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పటికీ ఒక్క మాట ఎందుకు మాట్లాడటం లేదు. ఎన్నికల్లో ఓడిపోయామని రైతుల తరఫున కొట్లాడకుండా ఆగుతామా?. వారికి అండగా నిలబడేందుకు ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త సిద్ధంగా ఉండాలి. రైతు భరోసా, రూ.4 వేల పెన్షన్, రూ.2 లక్షల రుణమాఫీ వచ్చిన వాళ్లు కాంగ్రెస్ కు ఓటెయ్యండి. రాని వాళ్లు మాకు ఓటెయ్యండి. హామీలను నెరవేర్చకుంటే ప్రజలు మమ్మల్ని తిరస్కరిస్తారన్న భయం కాంగ్రెస్ పార్టీలో మొదలైంది. రాష్ట్ర వ్యాప్తంగా తాగునీటి కొరత ఉంది. మిషన్ భగీరథ నిర్వహణ కూడా ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదు. హామీలపై సర్కారును నిలదీద్దాం. 420 కాంగ్రెస్ హామీలను ప్రతి ఒక్కరికీ గుర్తు చేయాల్సిన అవసరం ఉంది. 30 వేల ఉద్యోగాలు ఇచ్చా అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి.. మీ ప్రభుత్వం వచ్చాక ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చిందో చెప్పాలి. ఈ రోజు రాష్ట్రంలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదు. నేతన్నల కోసం టీఆర్ఎస్ పార్టీ దీక్షలు చేస్తోంది. ప్రభుత్వం నేతన్నలను ఆదుకునే వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం.' అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# జగనన్న హయాంలోనే బీసీలకు న్యాయం

**తాడేపల్లిగూడెం :** జగనన్న హయాంలోనే బీసీలకు న్యాయం జరిగిందని తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం అప్పారావుపేట గ్రామంలో శనివారం జరిగిన బీసీల ఆత్మీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలుగుదేశం పార్టీ బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిందని మంత్రి కొట్టు విమర్శించారు. ఎన్నికల సమయంలో మాత్రమే టిడిపికి బీసీలు గుర్తుకొస్తారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బీసీలకు మంచి గుర్తింపు ఇచ్చారన్నారు. ఒక ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వడంతో పాటు పలువురికి మంత్రి పదవులు ఇచ్చారన్నారు. అంతేకాకుండా ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా బీసీలకు రాజ్యాధికారం ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని నరసాపురం, ఏలూరు ఎంపీ సీట్లతో పాటు రాజమండ్రి ఎంపీ సీటును కూడా బీసీ సామాజిక వర్గానికి కేటాయించి జగన్ చరిత్ర సృష్టించారన్నారు. చరిత్రలో ఎప్పుడు ఏ రాజకీయ పార్టీ కూడా బీసీలకు ఎంపీ సీటు ఇవ్వలేదన్నారు. అలాంటిది రెండు ఎంపీ సీట్లు బీసీలకు ఇవ్వడమే కాకుండా నరసాపురం నుంచి గౌడ సామాజిక వర్గానికి చెందిన బీసీ మహిళ గూడూరి ఉమాబాలకు సీటు కేటాయించి సీఎం జగన్ సామాజిక న్యాయం చేశారన్నారు. చంద్రబాబు కేవలం ఆదరణ పేరుతో బీసీలకు పనికిరాని పనిముట్లను ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీల ఆత్మగౌరవం పెంచేలా వారికి సామాజిక న్యాయం చేస్తూ ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అనేక అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. సమాజంలో అన్ని వర్గాలకు పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. జగనన్న సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక లబ్ధి చేకూరడంతో పేద కుటుంబాలు ఎంతో సంతోషంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా మహిళల ఖాతాలలో నేరుగా డబ్బులు వేయడం ద్వారా వారు ఆర్థికంగా బలోపేతమయ్యారన్నారు. సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగించుకునేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. 2014లో టిడిపి బిజెపి జనసేన కూటమి ఉమ్మడి మేనిఫెస్టోతో ప్రజలను వంచిందని గుర్తు చేశారు. ఆనాడు ఇచ్చిన 650 హామీలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. డ్వాక్రా రుణాలు, పంట రుణాలు మాఫీ హామీని యగొట్టి మహిళలు, రైతులను వంచించారు అన్నారు. ఇంటికో ఉద్యోగం ఇచ్చారా, నిరుద్యోగ భృతి అమలు చేశారా అని ప్రశ్నించారు. ఏ ఒక్క హామీని అమలు చేయకుండా మళ్లీ కూటమి ఓట్ల కోసం మాయ మాటలతో బయలుదేరిందని తగిన గుణపాఠం చెప్పాలని హెచ్చరించారు. జగనన్న సంక్షేమ పథకాల ద్వారా ఒక్క అప్పారావుపేట గ్రామానికి సంక్షేమం, అభివృద్ధి కలిపి 30 కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందన్నారు. చరిత్రలో ఎప్పుడైనా ఏ పార్టీ ప్రభుత్వమైనా ఏ ముఖ్యమంత్రి అయిన అప్పారావుపేట గ్రామానికి ఇంత పెద్ద ఎత్తున మేలు చేశారా అని ఆయన ప్రశ్నించారు. జగనన్న ప్రభుత్వంలో మీ ఇంటిలో మంచి జరిగిందనుకుంటేనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని తాము ధైర్యంగా కోరుతున్నామన్నారు. ఇలాంటి దమ్ము ధైర్యం కూటమికి ఉందా అని సవాల్ విసిరారు. కేవలం 21 సీట్లకు పరిమితమైన జనసేన రాజకీయంగా ఏం సాధిస్తుందని ధ్వజమెత్తారు. అందులోనూ పది సీట్లు తెలుగుదేశం నుంచి వచ్చిన వారికే జనసేన టికెట్లు ఇచ్చారని ఇంకా జనసేనకు మిగిలింది కేవలం 11 సీట్లు మాత్రమే అన్నారు. ఏం చూసుకుని ఎగిరెగిరి పడుతున్నారంటూ మండిపడ్డారు. తాడేపల్లిగూడెంలో ఎమ్మెల్యేగా గెలిచేది తానేనని మంత్రి కొట్టు ధీమా వ్యక్తం చేశారు.ఇప్పుడు తోకలు ఎగరేస్తున్న వారికి రేపు ఆ తోకలే లేకుండా పోతాయి అన్నారు. మనకు ఉపయోగపడిన వారికి మనం ఉపయోగపడటం ధర్మం అని, అలా కాకుండా ఉపయోగించుకుని ఉపయోగపడకపోతే అలాంటివారు చరిత్రహీనులుగా మిగిలిపోతారన్నారు. జగన్ ఉంటేనే పేద కుటుంబాలు హాయిగా ఉంటాయన్నారు.

# వైసీపీకి షాక్

**తిరుపతి :** ఏపీలో వైసీపీకి మరో షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు శనివారం ఉదయం వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు షర్మిల కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం జగన్ సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన ఎంఎస్ బాబుకు టిక్కెట్ నిరాకరించారు. గత ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నా టిక్కెట్ దక్కని సునీల్ కుమార్ కు చాన్సిచ్చారు. సిట్టింగ్ ఎమ్మెల్యేను అయిన తనను కాదని.. మరో వ్యక్తికి టికెట్ కేటాయించడంతో బాబు అసంతృప్తితో ఉన్నారు. తాజాగా ఇవాళ షర్మిల హామీ మేరకు కాంగ్రెస్‌లో చేరారు. ఆయనే పూతలపట్టు నుంచి అభ్యర్థిగా ఖరారు చేసే అవకాశం ఉంది. ఎంఎస్ బాబు ఇటీవల తనకు టిక్కెట్ రాదని తెలిసిన తర్వాత సీఎం జగన్ పై తీవ్ర విమర్శలు చేస్తూ వీడియో విడుదల చేశారు. తనపై వ్యతిరేకత ఉందని సీటు ఇవ్వనని చెబితే ఎలా కుదురుతుందని ఆయన ప్రశ్నించారు. తాను జగన్ చెప్పిన పనులన్నీ చేశానని ఆయన అన్నారు. జగన్ చెప్పిన పనులన్నీ చేసినప్పుడు అసంతృప్తి ఉంటే అది తనవల్ల ఎలా అవుతుందని ఆయన నిలదీశారు. తాను ఏం తప్పు చేశానో జగన్ పిలిచి చెప్పాలని ఎంఎస్ బాబు డిమాండ్ చేశారు. తాను జగన్‌ను కలిసినప్పుడు వ్యతిరేకత ఉందని తనతో అన్నారని ఎంఎస్ బాబు మీడియాకు తెలిపారు. తనపై వ్యతిరేకత వచ్చిందంటే ఎవరిది బాధ్యత అని ఆయన ప్రశ్నించారు. జగన్ చెప్పినట్లే తాను గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో తిరిగానని అన్నారు. ఐదేళ్ళలో ఒక్కసారి కూడా మమ్మల్ని పిలిచి మాట్లాడలేదనిఅసంతృప్తి వ్యక్తం చేశారు.

తిరుపత్తి, చిత్తూరు జిల్లాల్లోని వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేలుగా ఉన్న ఓసలను మార్చలేదని, కేవలం దళితుల పట్లనే అన్యాయం జరుగుతుందని ఆయన ఫైర్ అయ్యారు. దళితులు ఎమ్మెల్యేలుగా ఉన్న నియోజకవర్గాల్లోనే వారికి అన్యాయం జరిగిందని ఎంఎస్ బాబు అన్నారు. తాను చేసిన తప్పేంటో జగన్ చెప్పాల్సిందేనని అన్నారు. అయితే తాను వైసీపీలోనే కొనసాగుతానని, తనకు జగన్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి న్యాయం చేస్తారన్న నమ్మకం ఉందని ఆయన అన్నారు. దళితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఐ ప్యాక్ సర్వేలను చూపించి వ్యతిరేకత ఉందని చెబుతున్నారని డబ్బులు ఇస్తే ఐప్యాక్ వాళ్ళు సర్వే ఫలితాలు ఎలాగైనా మారుస్తారన్నారు. పార్టీలో టికెట్ల విషయంలో దళితులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఎం.ఎస్ బాబును పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రోత్సహించారు. గత ఎన్నికల్లో ఆయనే టిక్కెట్ ఇప్పించారు. అయితే ఇప్పుడు టిక్కెట్ ఇవ్వడం లేదని నేరుగా సీఎం జగన్ పైనే విమర్శలు చేయడంతో పెద్దిరెడ్డి కూడా ఆగ్రహించారు. ఈ కారణంగా ఆయనకు పార్టీలో కనీస ప్రాధాన్యత లేకుండా పోయింది. చివరికి కాంగ్రెస్‌లో చేరి.. పోటీ చేస్తున్నారు.

# బాబు ముందు ఉండి రామరాజు వర్గీయుల నిరసన

**పాలకొల్లు** పశ్చిమగోదావరి పాలకొల్లు చంద్ర బాబుకు ఉండి రామరాజు వర్గీయులు నిరసనకు దిగారు. హేలిపాడ్ వద్దకు బయలుదేరడానికి సిద్ధమైన ప్రాంతంలో చంద్రబాబు బయటకు రాకముందే హాలు వద్ద రామరాజు వర్గీయులుబైఠాచిం,ఆనేజ ఉండి గడ్డ రామరాజు అడ్డా, ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి అంటూ నినాదాలు చేసారు. ఉండి సీటు మారుస్తున్నారన్న ఉద్దేశంతో రామరాజు వర్గం ఆందోళన దిగింది.

## రాహుల్ గాంధీని భావి భారత ప్రధాని చేయడమే లక్ష్యం



**కమాన్ పూర్ :** రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే కాంగ్రెస్ కార్యకర్తల లక్ష్యమని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. శనివారం కమాన్ పూర్ మండల కేంద్రం నుండి రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో నిర్వహిస్తున్న జనజాతర సభకు వైనాల రాజు ఆధ్వర్యంలో భారీ ఎత్తున తల్లి వెళ్లారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ మేనిఫెస్టోను విడుదల చేయడం కోసం తుక్కుగూడలో పెద్ద ఎత్తున సమావేశం కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించడం జరుగుతుందని దీనికి అతి రథ మహారథులు రావడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాలను ప్రవేశ పెట్టడం జరుగుతుందని అన్నారు. తల్లి వెళ్లిన వారిలో జూలపల్లి ఎంపిటిసి సెవ్వ శంకరయ్య నాయకులు రాజా మాజీ సర్పంచ్ కటకం రవీందర్ భద్రపు శంకర్ సాగి శ్రీధర్ రావు గాండ్ల మోహన్ కుక్క రవి బూడిద శ్రీనివాస్ చిందం సతీష్ కుచన వెంకటేష్ గొల్లపల్లి మొండి చొప్పది శేఖర్ జంగిలి కుమార్ బొంగుని సదయ్య కోలా నరస గౌడ్ భక్తుల అంజి గుమ్మడి వెంకన్న కటకం కొమరయ్య కటకం రాజయ్య తాళ్ల రాజయ్య తదితరులు జూలపల్లి పెంచికలపేట రొంపిగుంట కమాన్ పూర్ గ్రామాల నుండి తల్లి వెళ్లారు.

## రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోండి.

- కేసీఆర్ హయాంలో పంటలు పండడం తప్ప ఎండడు లేదు
- పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్పాలి.
- రైతులకు మేలు చేసే దాకా బీఆర్ఎస్ పోరాడుతుంది..
- పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల పరిహారం చెల్లించాలి.
- కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



**సూర్యాపేట** సాగు నీరు అందక పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఎకరాకు రూ.25 వేల పరిహారం వెంటనే అందించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు యాసంగి పంటలకు క్వింటకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని కోదాడ మాజీ శాసనసభ్యులు , బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు కోదాడ నియోజకవర్గ స్థాయి రైతు భరోసా నిరసన దీక్షను మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ, దేశంలోనే అత్యధిక ధాన్యాన్ని సేకరించిన రాష్ట్రం గా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్ దేనని అలాంటిది ఇప్పుడు రైతాంగం నీళ్లు లేక నష్టపోతున్నారు అని ప్రభుత్వం పై మండిపడ్డారు.మొద్దు ప్రభుత్వాన్ని నిద్రలేపడానికి రైతు దీక్షలు చేస్తున్న మన తెలిపారు.రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోండి,2 లక్షల రైతు రుణమాఫీ, రైతుబంధు 15 వేలు, వడ్లకు పండిన పంటపై 500 బోనస్, రైతు కూలీలకు 12 వేలు, కౌలు రైతుల 15 వేలు ఇస్తామని చెప్పిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదు ఎద్దేవా చేశారు.కేసీఆర్ హయాంలో పంటలు పండడం తప్ప ఎండడు లేదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ వచ్చింది, కరువొచ్చిందని ఆయన అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్పాలి.రైతులకు మేలు చేసే దాకా బీఆర్ఎస్ పోరాడుతుంది.రైతులు ధైర్యంగా ఉండాలి. ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దు. మీకు అండగా మేముంటాం అన్నారు.వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు చనిపోయారు. వారి కుటుంబాలను ఏ మంత్రీ పరామర్శించడం లేదని అన్నారు.ఎండిన పంటపొలాలను చూడడానికి రావడం లేదని తెలిపారు.కరెంటు లేదు, నీళ్లు లేవు.రాబోయే ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ ఎంపీలను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అన్ని స్థాయిల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నాయకులు, మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవినీతిపరుడు అవినీతి వద్దు అని చెప్పడం హాస్యాస్పదం

**నెల్లూరు** టీడీఆర్ బాండ్స్ ను నెల్లూరు తెదేపా కార్యాలయంలో దగ్ధం చేశారు. ఆఫ్ టిక్కెట్ జగన్ మోహన్ రెడ్డి నెల్లూరు వచ్చి ఐదేళ్లు అయింది. ముద్దులు పెట్టావు. మళ్ళీ ఈ రోజు నెల్లూరు వచ్చావని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి అనం వెంకటరమణా రెడ్డి అన్నారు. అవినీతిపరుడు అవినీతి వద్దు అని చెప్పడం హాస్యాస్పదం. మీ కుటుంబం అవినీతి కుటుంబం.

రోడ్డు విస్తరణకు ఇచ్చే టీడీఆర్ బాండ్స్ అక్రమాలుపై మాట్లాడుతున్నాం. 10వేలకోట్లు అక్రమాలు వెలుగులోకి తెచ్చాం. 300కోట్లు పెట్టి 4వేల కోట్లు విలువ చేసి విడుదల చేశారు. మున్సిపల్ చీఫ్ సెక్రటర్ శ్రీలక్ష్మి ఇవి దొంగ బాండ్లు అని బయట పెట్టింది. తెదేపా ప్రభుత్వం వస్తుందని బయపడింది. 4వేల కోట్లు బయట పెట్టమని అడిగింది. మరి 2వేల కోట్లు బాండ్లు అమ్మకాలు పెట్టారు. వీటి విషయం ఏమి చేస్తారు.

దోపిడీ చేసిన వారిని అరెస్ట్ చేయా. బ్రోకర్ కరుణాకర్ రెడ్డి, అభినయరెడ్డి మరికొందరు ఉన్నారు. వీరిని అరెస్ట్ చేయాలి. అప్పటి కలెక్టర్ ని, కమిషనర్ హరితను అరెస్ట్ చేయాలి. ఆమె సొంత తమ్ముడిని అడంపెట్టుకుని అనేక అక్రమాలు చేశారు. ఆర్డీఓ కూడా సూత్రదారి. రెవిన్యూ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలి. ఎవరినీ వదలం. గూండాలను పెట్టి బెదిరించి భూములు తీసుకున్నారు. 10వేల నుంచి 20వేలు ఉండే వ్యవసాయ భూమిని లక్ష నుంచి 2లక్షలు కమర్శియల్ గా మార్చి అవినీతికి పాల్పడ్డారు.

కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్ గా రాజీనామా చేయాలి. కూటమి అధికారంలోకి రాగానే టీడీఆర్ బాండ్స్ లో మోసపోయిన వారికి న్యాయం చేస్తాం. చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి విచిత్రం అయినా ప్రకటన ఇచ్చారు. వేల మంది ఉద్యోగులు పెట్టుకుని పంపించ లేమని చెప్పారు. ఫించన్ పంపిణీకి ఉద్యోగులను గంటసేపు పంపించ లేనని విచిత్రం ప్రకటనలు చేస్తున్నాడు. ఆయనకు పంపిణీ చేయడం ఇష్టం లేదు. 13మందిని జగన్ మోహన్ రెడ్డి బలి తీసుకున్నాడని అన్నారు.

## మత్స్యకారులను రక్షించిన కోస్ట్ గార్డు

**విశాఖపట్నం** విశాఖ తీరం నుంచి సముద్ర జలాల్లో 30 నాటికల్ మైళ్ల దూరంలో చేపల వేట సాగిస్తున్న కాకినాడకు చెందిన బోటు ప్రమాదవశాత్తూ దగ్ధమైంది. బోటులోని గ్యాస్ సిలిండర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగింది. కాకినాడ జగన్నాథపురం ప్రాంతానికి చెందిన 9 మంది మత్స్యకారులు గత నెల 26న విశాఖ సముద్ర జలాల్లో చేపలవేటకు వెళ్లారు. భవాని అనే పేరుగల ఈ బోటు రిజిస్ట్రేషన్ నంబర్ ఏపీ47గా గుర్తించారు.

ఈ ప్రమాదంలో బోటు యజమాని ఎస్.సత్తిబాబుతోపాటు 8మంది మత్స్యకారులు గాయాలపాలయ్యారు. బోటులో మంటలు ఎగిసిపడడంతో సమీప బోట్లలోని మత్స్యకారులు వీరిని రక్షించారు. కోస్ట్‌గార్డ్‌కు సమాచారం అందించడంతో డీఏజీ రాజేశ్ మిట్టల్ నేతృత్వంలో ఘటనాస్థలానికి చేరుకుని గాయాలపాలైన మత్స్యకారులకు ఇండియన్ కోస్ట్ గార్డ్ నౌక సీజీఏఎస్ వీరలో ప్రథమ చికిత్స చేసి డాక్ యార్డ్ జెట్టీ వద్దకు చేర్చారు. అక్కడి నుంచి వీరిని చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. వారిలో నలుగురికి తీవ్ర గాయాలు కాగా ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయి. మత్స్యశాఖ జేడీ కరుణాకరరావు పరిస్థితిని సమీక్షిస్తున్నారు, బాధితులంతా సురక్షితంగానే ఉన్నారని, ఎవరికీ ప్రాణాపాయం లేదని తెలిపారు.

## కర్నాటక మద్యం స్వాధీనం

**కర్నూలు** కర్నూలులో మారుతి క్యారియర్ వాహనంలో 33 బాక్స్‌ల్లో తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సీఐ రామాంజనేయులు తెలిపారు. రాయచూరు జిల్లా కడగందొడ్డి గ్రామానికి చెందిన హరీష్ గౌడ్ అనే వ్యక్తి కర్ణాటక నుంచి అక్రమంగా మద్యాన్ని కర్నూలుకు తరలిస్తుండగా సెబ్ సిబ్బందితో దాడులు నిర్వహించారు. కోడుమూరు నుంచి కర్నూలుకు వెళ్లే రోడ్డులోని పెట్రోల్ బంకు వద్ద 33బాక్స్‌ల్లో తరలిస్తున్న 2లక్షలు విలువైన కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మద్యంతో పాటు నిందితుడిని అదుపులోకి తీసుకుని మద్యం తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

## డ్రగ్స్ విక్రేత అరెస్టు

**రంగారెడ్డి** డ్రగ్స్ అమ్ముతున్న వ్యక్తిని రాజేంద్రనగర్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి 15 గ్రాములు ఎండీఎంఏ డ్రగ్స్, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. రాజేంద్రనగర్ ఏసీపీ ఆఫీసులో డీసీపీ సి.హెచ్.శ్రీనివాస్ మీడియాకు వివరాలు వెల్లడించారు. ఆంధ్రకు చెందిన పి.జైచంద్ ఇంజనీరింగ్ పూర్తి చేసి సిటికి వచ్చాడు. సన్ సిటీ పీఅండ్‌టీ కాలనీలో ఉంటున్నాడు. గతంలో విప్రోలో జాబ్ చేసిన అతడు మానేసి ఓలా డ్రైవర్‌గా చేస్తున్నాడు. కర్ణాటకకు చెందిన సోహన్ అలియాస్ శ్రీధర్ నుంచి ఎండీఎంఏ డ్ర గ్స్ ను కొనుగోలు చేసి తెచ్చి సిటీలో యువకులకు అమ్ముతున్నాడు. గత నెల 26న బెంగళూర్‌కు వెళ్లి 20 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ ను తెచ్చాడు. అందులో ఐదు గ్రాము లు అమ్మగా.. మరో 15 గ్రాములను దాచా డు. సమాచారం అందడం తో పోలీసులు పి.జైచంద్ ఇంట్లో తనిఖీలు చేశారు. డ్రగ్స్ ను స్వాధీనం చేసుకోగా.. దాని విలువ1.80 లక్షలు ఉంటుంది. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రధాన నిందితుడు సోహన్ పరారీలో ఉన్నాడని, సెర్చ్ చేస్తున్నామని డీసీపీ తెలిపారు. రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ బి.నాగేంద్రబాబు, ఎస్ ఐ ఎన్.రమేశ్, ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ డి.నాయుడును డీసీపీ అభినందించారు.

## హస్తగతమయిన ఆధిబట్ల మునిసిపాలిటీ

**రంగారెడ్డి** రంగారెడ్డి జిల్లా అధిబాట్ల మున్సిపాలిటీలో నెగ్గిన అవిశ్వాసం చైర్మన్ గా మర్రి నిరంజన్ రెడ్డి ,వైస్ చైర్మన్ కమాండ్ల యాదగిరి ని కౌన్సిలర్లు ఎన్నుకున్నారు. మొత్తం 15 మంది కౌన్సిలర్లు గాను 13 మంది హాజరు అయ్యారు. చైర్మన్, వైస్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీకే దక్కాయి.

## మహిళ దారుణ హత్య

**రంగారెడ్డి** శంషాబాద్ మండల్ సంఘీ గూడ గ్రామ శివార్లలో మహిళ హత్యకు గురయింది. మృతురాలు మండల పరిధిలోని పాలమాకుల్ గ్రామానికి చెందిన మహిళగా పోలీసులు గుర్తించారు. హత్య చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.

## లోక్ సభ ఎన్నికలలో 370 నుండి 400పై చిలుకు సీట్లను సాధిస్తాం

**హైదరాబాద్** ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ బిజెపి రెండు సీట్లతో మొదలై నేడు దేశాన్ని పరిపాలిస్తున్న పార్టీలలో కేవలం బిజెపి పార్టీ అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు విజయలక్ష్మి అన్నారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఇంటి వద్ద భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు విజయలక్ష్మి మాట్లాడుతూ దేశంలోనే అగ్రగామి పార్టీలలో బిజెపి ఉన్నత శిఖరాన్ని అధిరోహించిందని కొనియాడారు. ఎందరో మహానుభావులు బిజెపి ప్రధాన మంత్రులై దేశాన్ని పరిపాలించారని గుర్తు చేశారు. రాబోయే లోక్ సభ ఎన్నికలలో 370 నుండి 400 పై చిలుకు సీట్లను దైవసం చేసుకుంటుందని ధీమాను వ్యక్తం చేశారు.

## పలు నియోజకవర్గాలకు బీఆర్ఎస్ సమన్వయకర్తల నియామకం

**హైదరాబాద్** పలు పార్లమెంట్ నియోజకవర్గాలకు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్తలను భారత రాష్ట్ర సమితి నియమించింది. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ అసెంబ్లీల సమన్వయకర్తలు మేడ్చల్- శంబిపూర్ రాజు, ఎమ్మెల్సీ, మల్కాజిగిరి- నందికంటి శ్రీధర్, మాజీ చైర్మన్, కుత్బుల్లాపూర్ - గొట్టిముక్కుల వెంగళరావు,

పార్టీ సీనియర్ నాయకులు, కూకట్పల్లి- బేతి రెడ్డి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, ఉప్పల్- జహంగీర్ పాష, పార్టీ రాష్ట్ర సెక్రెటరీ, సికింద్రాబాద్ కంటోన్మెంట్- రావుల శ్రీధర్ రెడ్డి, మాజీ చైర్మన్, ఎల్బీనగర్ - బొగ్గరపు దయానంద్ గుప్త, ఎమ్మెల్సీ, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అసెంబ్లీల సమన్వయకర్తలు మహేశ్వరం- కనకమామిడి స్వామి గౌడ్- శాసనమండలి మాజీ చైర్మన్, రాజేంద్రనగర్- పుట్టం పురుషోత్తం రావు, పార్టీ సీనియర్ నాయకులు, శేరిలింగంపల్లి- కె నవీన్ కుమార్, ఎమ్మెల్సీ , చేవెళ్ల- నాగేందర్ గౌడ్, పార్టీ సెక్రటరీ , పరిగి- గట్టు రామచంద్రరావు, పార్టీ సీనియర్ నాయకులు, వికారాబాద్- పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, సీనియర్ నాయకులు, తాండూర్- బైండ్ల విజయ్ కుమార్, జడ్పీ వైస్ చైర్మన్.

## తుక్కుగూడకు బయలుదేరిన మందమర్రి కాంగ్రెస నేతలు

**మందమర్రి** చలో తుక్కుగూడ భారీ బహిరంగ సభ జన జాతరకు మందమర్రి కాంగ్రెస్ నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ లు మాట్లాడుతూ ఈరోజు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేయడం జరుగుతుందని చెన్నారు

శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లడం జరిగిందని ఇప్పటికే ఆరు గ్యారెంటీ పథకాలు అమల్లోకి వచ్చాయని కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మాటకు కట్టుబడి ఉండి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తీరుస్తుందని ఈ సందర్భంగా నాయకులు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు నిలయ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రామ్ చందర్ మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు గడ్డం రజిని నూగురి రాధా దాసరి స్రవంతి యువజన కాంగ్రెస్ నాయకులు ఆకుల అంజి ఆకుదారిశ్రీనివాస్ అందుగుల లక్ష్మణ్ చిప్పకుర్తి శశిధర్ సలిగంటి జీవన్ సొప్పరి గౌరయ్య శంకర్ పెంచల రాయలంగు కనకరాజు అలుగుల నాగరాజు నూతి అంజి గోపతి లింగయ్య జుమ్మడి శేఖర్ పెద్దపల్లి సత్యనారాయణ మల్లేష్ శంకర్ తదితరులు వెళ్లడం జరిగింది

## కంటోన్మెంట్ నుంచి కాంగ్రెస్ తరుపున గణేష్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని కంటోన్మెంట్‌కు ఈ ఎన్నికలతోనే ఉపఎన్నిక జరగనుంది. మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత విజయం సాధించారు. అయితే రెండు నెలల క్రితం ఆమె రోడ్డు ప్రమాదంలో మరణించారు. దీంతో అక్కడ ఉపఎన్నికల అనివార్యమైంది. ఇది ఏకగ్రీవం అవుతుందని అనుకుంటున్నటైంలో కాంగ్రెస్ పోటీకి సిద్ధమైంది. అక్కడ తమ పార్టీ అభ్యర్థిగా శ్రీగణేష్‌ను ప్రకటించింది. ఆయన గత ఎన్నికల్లో బీజేపీ తరఫున పోటీ చేశారు. లాస్యపై ఓడిపోయారు. ఇప్పుడు కాంగ్రెస్ ఆయనకు టికెట్ ఇచ్చింది.

## ఆసిఫాబాద్ జిల్లాలో ఏనుగుల సంచారం

**అదిలాబాద్, ఏప్రిల్ 6 :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఏనుగుల సంచారం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే గత రెండు రోజుల్లో ఏనుగుల దాడిలో ఇద్దరు మృతి చెందగా.. శుక్రవారం మరో ఏనుగు సంచారంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మురళిగూడ ములసమ్మగుట్ట ఏరియాలో సంచరిస్తుండగా.. స్థానికులు ఆ దృశ్యాలు చిత్రీకరించారు. దీంతో మురళిగూడ, పాపన్నపేట్, తలాయి, కమ్మర్గాం, నందిగాం, గంగానది ఒడ్డున ఉన్న మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. అటవీ ప్రాంతంలో 60 మంది ప్రత్యేక బృందంతో గజ రాజం ఆచూకీ కోసం గాలిస్తున్నారు. గజరాజుల ఆకలి తీర్చేందుకు అరటి పండ్లు, పుచ్చకాయలు అందుబాటులో ఉంచారు. ఏనుగును ప్రాణహిత నది మీదుగా మహారాష్ట్ర వైపు మళ్లించేందుకు చర్యలు చేపట్టారు. కాగా, జిల్లాలో ఏనుగులు స్థానికులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ప్రజలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఏనుగులు పంటలు నాశనం చేస్తూ.. కనిపించిన వారిపై దాడి చేస్తున్నాయి. బుధవారం సాయంత్రం పొలానికి వెళ్లిన అల్లూరి శంకర్ అనే రైతును ఏనుగులు తొక్కి చంపేశాయి. అలాగే, పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన కారు పోచయ్య(50)అనే రైతు గురువారం ఉదయం పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లాడు. కరెంటు మోటార్ వేస్తున్న క్రమంలో అతనిపై ఏనుగులు దాడి చేశాయి. దీంతో పోచయ్య స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేయగా.. అటవీ అధికారులు వివరాలు సేకరించారు. ఏనుగుల గుంపును అటవీ ప్రాంతంలోకి పంపేందుకు చర్యలు చేపట్టారు.

## వివేక హత్య ఒక రాజకీయ కుట్ర

**- వైఎస్ సునీత**

**హైదరాబాద్** మాజీ మంత్రి వైఎస్ వివేక హత్య ఒక రాజకీయ కుట్ర అని అయన కూతురు సునీత అన్నారు. హైదరాబాద్ లో ఆమె జస్టిస్ ఫర్ వివేకా పేరుతో ప్రెసెంటేషన్ ఇచ్చారు. సునీత మాట్లాడుతూ సిబిఐ కేసులతో జగన్ అరెస్టై జగన్ జైల్లో ఉన్నారు. పార్టీని షర్మిల భుజం వేసుకొని నడిపించింది. ఉప ఎన్నికల్లో విజయం తర్వాత షర్మిలకు ఆదరణ వస్తుందని పక్కన పెట్టారు. 2014 ఎన్నికల్లో షర్మిల కడప నుంచి పోటీ చేస్తారని అందరూ భావించారు. కడపలో షర్మిల ఉంటే ప్రమాదమని భావించి విశాఖకు పంపాలని నిర్ణయించారు. కడప స్థానాన్ని అవినాష్ రెడ్డికి ఇవ్వాలని నిర్ణయించారు. ఆ తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివేక ఓటమి పాలయ్యారు. జిల్లా అంతా వివేక చూసుకున్నారు. పులివెందుల మాత్రం అవినాష్ కుటుంబానికి అప్పగించారు. పులివెందులలో అవినాష్ కుటుంబం వెన్నుపోటుతో వివేక ఓడిపోయారు. ఓటమి తర్వాత తేరుకొని 2019 ఎన్నికలు వివేక సిద్ధమయ్యారు. జగన్ పాదయాత్రలో వివేక అప్పుడప్పుడు కలిసేవారు. పార్టీ నిర్మాణానికి నిరంతరం సలహాలు ఇస్తూ రాష్ట్రవ్యాప్తంగా తిరిగారని అన్నారు. అదే సమయంలో షర్మిల పేరు మళ్లీ కడప సీటు కోసం చర్చకు వచ్చింది. షర్మిల కడప ఆత్మీయ సమావేశాన్ని హైదరాబాద్లో నిర్వహించారు. కొన్ని రోజుల తర్వాత వివేక కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత పులివెందులలో వివేక ఓటు జాబితాలో లేకుండా పోయింది. వివేకను వ్యతిరేకించే వారే ఓటు తొలగించారని అర్థమైంది. ఓటు తొలగింపు పై వివేక పోలీసులకు ఫిర్యాదు చేశారు. షర్మిలను కడప నుంచి పోటీ చెయ్యాలి అని వివేక ఒత్తిడి చేశారు. వివేక హత్య ఒక రాజకీయ కుట్ర . పులివెందులలో ఎవరు పోటీ చేయాలనే అంశంపై చర్చ జరిగింది. చర్చిలో వైఎస్ భాస్కర్ రెడ్డి పేరు ముందుకు వచ్చింది. భాస్కర్ రెడ్డి పోటీ చేయడానికి వివేకా అంగీకరించలేదు. షర్మిల లేదా విజయమ్మ పోటీ చేయాలని వివేక చెప్పారు. ఈ క్రమంలో వివేకకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించింది. వివేకాకు మంత్రి పదవి ఇవ్వడాన్ని జగన్ వ్యతిరేకించారు. జగన్ విజయమ్మ కాంగ్రెస్కు రాజీనామా చేసి బయటకు వచ్చారు. 2011 ఉప ఎన్నికల్లో జగన్ విజయమ్మ పోటీ చేశారు. ఆ తర్వాత క్రమంలో వివేక కాంగ్రెస్కు రాజీనామా చేశారు. జగన్ తో ఉండాలని నిర్ణయించి వివేక కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చారని అన్నారు.

## రాష్ట్రంలో ఆరాచక పాలన

**- చంద్రబాబు నాయుడు**

**విజయవాడ** మైనారిటీ మహిళ బురఖాను తొలగించే స్థాయికి వైసీపీ నేతల అహంకారం చేరుకుందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుఆరోపించారు. నందికొట్కూరులో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు ఒక మైనారిటీ సోదరి పట్ల అనుచితంగా వ్యవహరించడం, ప్రశ్నించిన బాధితులపైనే తిరిగి దాడి చేయడం రాష్ట్రంలో అరాచక పాలనకు నిదర్శనమని అన్నారు. . మత ఆచారాలను గౌరవించని, మహిళల మనోభావాలకు విలువివ్వని ఇలాంటి కౌరవ మూకను మే 13న అన్ని వర్గాలు ఏకమై తరిమికొడదామని అన్నారు.

## ముస్లింలను వేధిస్తున్న వైకాపా

**విజయవాడ** 8,300కిలోమీటర్లు సుదీర్ఘ ప్రయాణం, 91 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తృతమైన పర్యటన చేస్తూ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తున్న భువనమ్మ గురించి చెప్పడానికి రోజులు సరిపోవని టీడీపీ ఎమ్మెల్సీ, పంచుమర్తి అనురాధ అన్నారు.చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో చనిపోయిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకునేందుకు భువనమ్మ అనేక చర్యలు తీసుకుంటున్నారు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా 27రకాల సేవలు అందిస్తూ పేదవారికి అండగా నిలుస్తున్నారు. కరోనా కష్టసమయంలో రాష్ట్ర ప్రజల కోసం ఆక్సిజన్ సరఫరాలో ఎన్టీఆర్ ట్రస్టు కీలకపాత్ర పోషించింది. కరోనా కష్టసమయంలో తన భర్త, కుమారుడు ప్రజల చెంతకు వచ్చి అండగా నిలబడడంలో భువనమ్మ ప్రోత్సాహం వర్ణించలేనిది. వైసీపీ అరాచక పాలనలో నారా లోకేష్ పాదయాత్ర చేస్తానని నిర్ణయించుకున్నప్పుడు తల్లిగా భువనమ్మ చాలా ఆందోళన చెందారు. అయినా రాష్ట్ర ప్రజల కోసం కుమారుడిని ఆశీర్వదించి మన మధ్యకు పంపారు. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేతకాక తన వైఫల్యాలను చంద్రబాబుపై నెట్టేస్తున్నాడనిఅ న్నారు. గత ఎన్నికలకు ముందు పక్కా ప్రణాళికతో కోడికత్తి డ్రామాను రక్తి కట్టించిన జగన్మోహన్ రెడ్డి అక్కడితో ఆగకుండా కడప ఎంపీ సీటు కోసం సొంత బాబాయ్ నే పొట్టన పెట్టుకుని....మా బాబాయ్ ని చంపేశారు బాబోయ్ అని ఏడ్చి గోల చేశాడు...రాష్ట్ర ప్రజలను నమ్మించాడు. మిస్బను వైసీపీ నేతలు హింసిస్తే...ఆత్మహత్య చేసుకునేలా చేస్తే కనీసం వైసీపీ ప్రభుత్వం, జగన్మోహన్ రెడ్డి మిస్బ కుటుంబానికి న్యాయం చేయలేదు. అబ్దుల్ సలాం కుటుంబాన్ని కక్షకట్టి వేధించి, కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకునేలా చేసిన దుర్మార్గులు వైసీపీ నాయకులు. పవిత్ర రంజాన్ మాసం సమయంలోనే ముస్లిములను వేధించిన దుర్మార్గుడు జగన్ మోహన్ రెడ్డి. వైసీపీ 5ఏళ్ల పాలనలో మైనారిటీలకు ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయలేదు....చంద్రబాబు అమలు చేసిన పథకాలను రద్దు చేశాడు. మైనారిటీలపై జరిగిన దాడులు, వేధింపులకు జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను. కులాలు, మతాలతో సంబంధం లేకుండా అన్ని వర్గాలను సమానంగా అక్కున చేర్చుకునే మనస్తత్వం చంద్రబాబుది. రోజుకు 5సార్లు నమాజ్ చేసుకునే ముస్లిములు తప్పు చేయరు...కానీ అలాంటి ముస్లిం సోదరులను వైసీపీ నేతలు వేధించి చంపుతున్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి మైనారిటీలు తగిన బుద్ధి చెప్పాలని కోరుతున్నాను.

## జగన్ కోసం కంటతడి పెట్టుకున్న వృద్ధురాలు

**తాడిపత్రి** అనంతపురం తాడిపత్రి పట్టణంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముందు ఓ వృద్ధురాలు కన్నీటి పర్యంతమయ్యా రు. పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో పెద్దారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహి స్తుండగా వృద్ధురాలు ఆయన వద్దకు వెళ్లి జగనే మాకు అన్నం పెట్టేది. జగన్ సొమ్ము తింటు న్నాం అంటూ కన్నీటి పర్యంతమ య్యారు. వృద్ధురాలు కంటతడి పెట్టడంతో అక్కడున్న వారి హృదయాలను కలచివేసింది.

# చర్లపల్లి జైల్లో చిప్పకూడు తినిపిస్తా

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. జనజాతర పేరుతో హైదరాబాద్‌లోని తుక్కుగూడలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించిన రేవంత్ రెడ్డి సిరిసిల్లలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ భాష తీరుగా సరిగ్గా లేదంటూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తనను వెంట్రుక కూడా పీకలేరంటూ కేసీఆర్ అంటున్నారని కాంగ్రెస్ కార్యకర్తలు తలుచుకుంటే ఒంటి మీద డ్రాయర్ కూడా లేకుండా లాగేయగలరంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఏం మాట్లాడినా చూస్తూ ఊరుకుంటామని కేసీఆర్ అనుకుంటున్నారని తాను జానారెడ్డిని కాదు రేవంత్ రెడ్డినంటూ రేవంత్ రెడ్డిని అంటూ గుర్తు చేశారు. ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే అంగీలాగు ఊడదీసి చర్లపల్లి జైలులో చిప్పకూడు తినిపిస్తానంటూ వార్నింగ్ ఇచ్చారు. గతంలో బిడ్డా అల్లుడు వస్తే ఎక్కడా పండబెట్టాలంటూ డబుల్ బెడ్రూం ఇల్లు కట్టిస్తానని తెలంగాణ ప్రజలకు కట్టివ్వలేదని కానీ కేసీఆర్‌కు మాత్రం బిడ్డ, అల్లుడు కొడుకు అందరికి కలిసి చర్లపల్లి జైలులో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తామంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పదేళ్లు అధికారంలో ఉండి తెలంగాణను దోపిడీ దొంగలుగా, అడవి పందుల్లా అడ్డగోలుగా దోచుకున్నారంటూ ఘాటు ఆరోపణలు చేశారు. పదేళ్లలోనే వందేళ్ల విధ్వంసం సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కాలు విరిగిందని కూతురు జైలుకు వెళ్లిందని అధికారం పోయిందని మొన్నటి వరకు ఏమీ అనకుండా జాలి చూపించామని కానీ ఇప్పుడు ఊరుకునేది లేదంటూ హెచ్చరికలు జారీ చేశారు రేవంత్ రెడ్డి. మరోవైపు బీజేపీపై కూడా సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను తుక్కుతుక్కుగా ఓడించామని ఇప్పుడు వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని కూడా అదే ఉత్సాహంతో ఓడించాలంటూ కార్యకర్తలకు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశానికి ఏం చేసిందంటూ ప్రశ్నించారు. మతం పేరిట చిచ్చుపెట్టి మూడోసారి అధికారం చేపట్టాలని ప్రధాని మోదీ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఇక హైదరాబాద్‌లో వరదలొస్తే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఒక్క పైసా అయిన తీసుకొచ్చారా అంటూ రేవంత్ రెడ్డి నిలదీశారు. రాష్ట్రంలోని ఏ ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదని ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు రేవంత్ రెడ్డి.

# ట్యాపింగ్ నిరూపించడం సాధ్యమేనా.?

ట్యాపింగ్ వ్యవహారాల్ని నడిపించారని పోలీసులకు స్పష్టంగా తెలుసు. కానీ నిరూపించే ఆధారాలు లేవు. సిరిసిల్ల, పాలకుర్తిలో వార్ రూముల్ని పెట్టారని అక్కడ ఏ పోలీసు అధికారులు పని చేశారో కూడా తెలుసు. కానీ అక్కడ వారు ట్యాపింగే చేశారన్నదానికి మాత్రం ఆధారాలులేవు.

### హార్డ్ డిస్కులు ధ్వంసం - ట్యాపింగ్ పరికరాలూ దొరకలేదు

ఎస్ఐబీ టీమ్ మొత్తం ట్యాపింగ్ ఆధారాల్ని ధ్వంసం చేశారని పోలీసులు కేసులు పెట్టారు. పోలీసులు హార్డ్ డిస్క్‌ల అవశేషాలను స్వాధీనంచేసుకున్నారు. ప్రణీత్ రావు ఆధారాలన్నింటినీ ధ్వంసం చేశారని హార్డ్ డిస్కుల్ని కట్ చేసి మూసీలో విసిరేశారని వాటిని స్వాధీనం చేసుకున్నామని అంటున్నారు. వాటిని ఎలా రీ ట్రీవ్ చేయాలన్నదానిపై పోలీసులు తర్జన భర్జన పడుతున్నారు. నిజానికి అది అసాధ్యమని సాంకేతిక నిపుణులు అంచనా వేస్తున్నారు. అదే సమయంలో ట్యాపింగ్ పరికరాలను కూడా కనిపెట్టలేకకపోయారు. అప్రూవర్ గా మారేందుకు మాజీ ఐపీఎస్ ప్రభాకర్ రావు సిద్ధమయ్యారని ప్రచారం జరిగింది. కానీ ఆయన అమెరికా నుంచి రాలేదు. ట్యాపింగ్ గురించి ఆధారాలు సేకరించడం దాదాపు అసాధ్యం కాబట్టే ఆయన ధైర్యంగా రాలేదని అమెరికాలోనే ఉన్నారని అంటున్నారు. ట్యాపింగ్ విషయంలో నిందితులు అప్రూవర్లుగా మారి పరికరాలు ఎక్కడ్నుంచి తెప్పించారు ఎవరు తెప్పించారు అనే విషయాలు కనిపెట్టి ఆ పరికరాలను స్వాధీనం చేసుకోగలిగితే కొంత మేర ట్యాపింగ్ ను నిరూపించడం సాధ్యం అవుతుందన్న వాదన ఉంది. కానీ ఆ ప్రయత్నాలు ఇంత వరకూ ఫలించలేదు. రవిపాల్ అనే సాంకేతిక నిపుణుడు మొత్తం వ్యవహారంలో కీలక పాత్ర పోషించారని అంటున్నారు. ఇంత వరకూ ఆయనను పిలిపించలేకపోయారు.

### ట్యాపింగ్ చేసి చేసిన నేరాలపై మాత్రం ఆధారాలు దొరికే అవకాశం

ట్యాపింగ్‌ను నిరూపించలేకపోవచ్చు కానీ ట్యాపింగ్ చేసి వారు చేసిన అక్రమాల విషయంలో మాత్రం నిరూపించడానికి అనేక ఆధారాలు లభించే అవకాశం ఉంది. అక్రమాస్తుల్ని వెలుగులోకి తెచ్చి వాటిని సాక్ష్యాలు చూపించవచ్చు. ఏసీబీ కేసులు ఇతర ఏజెన్సీల ద్వారా దర్యాప్తు చేసి నిజాలు నిగ్గు తేల్చవచ్చు. ఇప్పటి వరకూ ఆ కోణంలోనే విచారణ జరుగుతోంది కానీ నిజంగా ట్యాపింగ్ వరకూ కేసులు రాలేదు. అయితే నేర పరిశోధనలో ఏదీ అసాధ్యం కాదు. ట్యాపింగ్ కూడా నిరూపించే మార్గాలను అన్వేషించడమే కీలకం.

# కేజ్రీవాల్‌కు ఈడీ షాక్

సాగించేందుకు కేజ్రీవాల్‌కు లైన్ క్లియర్ అయింది. అయితే ఈ క్రమంలోనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్–ఈడీ అధికారులు తాజాగా ఢిల్లీ సీఎంకు బిగ్ షాక్ ఇచ్చారు. తీహార్ జైలు నుంచి పాలన సాగించే కేజ్రీవాల్‌కు అదనపు మినహాయింపులు ఏమీ ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఈ మేరకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో తన వాదనలను ఈడీ తరఫు లాయర్ వినిపించారు. తన లాయర్‌ను కలిసేందుకు అనుమతి ఇవ్వాలని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ చేసుకున్న దరఖాస్తును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ అధికారులు వ్యతిరేకించారు. జైలు నుంచి ప్రభుత్వాన్ని నడపాలనుకుంటున్నందున కేజ్రీవాల్‌కు ప్రత్యేక మినహాయింపు ఏమీ ఇవ్వలేమని ఈడీ స్పష్టం చేసింది. సీబీఐ, ఈడీ కేసుల ప్రత్యేక జడ్జి కావేరీ బవేజా ముందు ఈడీ ఈ వాదనలు వినిపించింది. వాదనలు విన్న ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రీవాల్ దరఖాస్తుపై ఉత్తర్వులు జారీ చేసేందుకు తీర్పును సోమవారం వరకు రిజర్వ్ చేసింది.అయితే కేజ్రీవాల్ ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి అని ప్రభుత్వ వ్యవహారాలు, ఇతర నిర్ణయాలు, విధానాలు, పాలన సంబంధ నిర్ణయాలు తీసుకునేందుకు వాటిని వివరించేందుకు ఎక్కువ సమయం కావాలని ఈ క్రమంలోనే లాయర్‌ను ఎక్కువ సార్లు కలిసేందుకు అనుమతి ఇవ్వాలని కేజ్రీవాల్ తరఫు న్యాయవాది కోర్టులో వాదనలు చేశారు. అనేక కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వారానికి ఒక గంట మాత్రమే సమావేశం కావడం సమయం సరిపోదని తెలిపారు. ఇక ఇదే ఢిల్లీ లిక్కర్ కేసులో ఇటీవల బెయిల్‌పై విడుదల అయిన ఆప్ ఎంపీ సంజయ్ సింగ్‌పై 8 కేసులు ఉన్నప్పటికీ ఆయనను కలిసేందుకు 3 సార్లు అనుమతించామని ఈడీ తెలిపింది. ఇది జైలు నిబంధనలను ఉల్లంఘించడమేనని వారంలో 5 సార్లు లాయర్‌ను కలిసేందుకు అనుమతించాలని కేజ్రీవాల్ పెట్టుకున్న అభ్యర్థనను ఈడీ వ్యతిరేకించింది. అయితే సాధారణంగా ఒక సమావేశానికి మాత్రమే అనుమతి ఉంటుందని కోర్టుకు సీబీఐ తెలిపింది. జైలులో ఉన్నప్పుడు ఎవరినైనా ఇతర ఖైదీల మాదిరిగానే సమానంగా చూస్తామని ఇప్పటికే వారానికి 2 సార్లు కలిసేందుకు అనుమతి ఇచ్చామని ఈడీ అధికారులు తెలిపారు. వెల్లడించారు.

జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నప్పుడు బయటి ప్రపంచంతో కలవడానికి పరిమితులు ఉంటాయని వెల్లడించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, దీంతోపాటు ఆయనపై పలు రాష్ట్రాల్లో వివిధ కేసులు నమోదై ఉన్నందున వారానికి 2 సార్లు తన లాయర్‌ను కలవడం సమయం సరిపోదని మరింత సమయం కావాలని ఆమ్ ఆద్మీ పార్టీ పిటిషన్‌లో తెలిపింది. ఇప్పటివరకు వారానికి రెండుసార్లు కలిసేందుకు కోర్టు అనుమతి ఇవ్వగా దాన్ని 5 సార్లకు పెంచాలని కోరారు. ఇక ఢిల్లీ లిక్కర్ కేసుకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన కేజ్రీవాల్‌కు ఏప్రిల్ 15 వరకు జ్యుడీషియల్ కస్టడీకి ఇస్తూ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.

## కడప గడపలో అక్కాతమ్ముళ్ల పొలిటికల్ వార్

దొంగలు భుజాలు తడుముకున్నట్లుగాఉంది అవినాష్ తీరు. మీరు త్యాగమూర్తి అయితే హంతకులతో మీకు సంబంధాలు ఎలా ఉన్నాయి? మీ కాల్ రికార్డ్స్ ఎందుకు మ్యాచ్ అవుతున్నట్లు ? హత్య మీరు చేయించకపోతే సీబీఐ విచారణ ఎందుకు వద్దన్నారు?. నేను వైఎస్ షర్మిలా రెడ్డి కాదట నేను వైఎస్ కి పుట్టలేదట. వివేకాను సునీతా రెడ్డి హత్య చేయించిందట. హంతకులను చట్టసభలకు పంపొద్దని నేను ఎంపీ గా పోటీ చేస్తున్నా” అని షర్మిల అన్నారు. ఇక అవినాష్ రెడ్డి పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారన్న షర్మిల మేము బురద జల్లుతున్నామని, విజ్ఞతకే వదిలేస్తున్నామని పెద్ద మాటలు చెప్తున్నారని విమర్శించారు.

ఇన్ని మాటలు చెప్పే బదులు కేసులో సంబంధం లేదు అని చెప్పొచ్చు కదా అని ప్రశ్నించారు. గూగుల్ మ్యాప్స్‌కు మీకు సంబంధం లేదని చెప్పొచ్చు కదా అని ప్రశ్నించారు. ఇళ్లంతా రక్తం ఉంటే హార్ట్ ఎటాక్‌తో చనిపోయారని ఎందుకు అబద్ధం చెప్పారని ప్రశ్నించారు.ఇదే అవినాష్ రెడ్డి కోసం అప్పట్లో తాను ఎంపీ ఎన్నికల బరి నుంచి తప్పుకున్నానని పాత విషయాన్ని షర్మిల ప్రస్తావించారు. తనకు ఎంపీ సీట్ కావాలి అనుకుంటే ఆరోజే వచ్చేదన్నారు.అప్పట్లో అవినాష్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరిచానని జగన్ కోసం 3200 కిలోమీటర్లు పాదయాత్ర కూడా చేశానని షర్మిల అన్నారు. ఏ ఒక్కరోజు కూడా పదవి కావాలని అడగలేదన్న షర్మిల ఇవాళ ఎన్నెన్నో మాట్లాడుతున్నారని అన్నారు. సునీతను, తనను అవమానిస్తున్నారని కనికరం లేకుండా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అహంకారంతో మదమెక్కిన మాటలు మాట్లాడుతున్నారన్న షర్మిల ప్రజలే అన్నింటికి సమాధానం చెప్తారని అన్నారు. వైఎస్ వివేకా ముందు చూపుతోనే తనను కడప ఎంపీగా పోటీ చేయాలని అడిగారన్న షర్మిల వివేకా మాటను ఆరోజు నేను విని ఉంటే ఇన్ని అనర్థాలు జరిగేవి కావని అభిప్రాయపడ్డారు.

## మేనిఫెస్టో కాపీలు చూపించే దమ్ము

# చంద్రబాబుకు ఉందా?

అమలు చేశాడో చెప్పే ధైర్యం చంద్రబాబుకు ఉందా? అని నిలదీశారు. “ఎన్నికలు అయిపోయాక ఎప్పుడైనా నాలాగా, ఇవిగో నేను మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు, ఇవిగో నేను నెరవేర్చిన హామీలు అని చెప్పగలరా అని నేను చంద్రబాబును అడిగితే, ఆయన సమాధానం చెప్పడంలేదు. మీకేమైనా సమాధానం చెబుతాడేమో అడిగి చూడండి. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేశానంటున్నావు మేనిఫెస్టోలో చెప్పినదాంట్లో ఒక్కటైనా చేశాను అని పబ్లిక్ గా చెప్పే కార్యక్రమం ఒక్కసారైనా చేశావా? చంద్రబాబు ఎన్నికల ముందే మేనిఫెస్టో చూపిస్తాడు, ఎన్నికలు అయిపోయాక మాత్రం మేనిఫెస్టో చూపించడు. నాకైతే చూపించలేదు పోనీ మీకైనా చూపించాడా? కనీసం మేనిఫెస్టో కాపీనైనా చూపించే దమ్ము, ధైర్యం, నిబద్ధత నీకుందా చంద్రబాబూ? అని అడగుతున్నా.చంద్రబాబును మరో ప్రశ్న కూడా అడిగా. మూడు సార్లు ముఖ్యమంత్రి అని చెప్పుకుంటావు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేశానంటావు గ్రామాల్లో కానీ, పేదల గుండెల్లో కానీ, సామాజికవర్గాల్లో కానీ, అభివృద్ధిలో కానీ, పేదలకు మంచి చేయడంలో కానీ నిజంగా మీ మార్క్ అంటూ ఉంటే, మూడు పార్టీలు పొత్తు పెట్టుకోవడం ఎందుకయ్యా చంద్రబాబూ? అని అడుగుతున్నా. నాకైతే చంద్రబాబు సమాధానం ఇవ్వడంలేదు, మీకేమైనా ఇచ్చాడా? ఇవ్వడు గాక ఇవ్వడు. ఇదే పెద్ద మనిషి చంద్రబాబును మరో ప్రశ్న కూడా అడిగా. వెన్నుపోటు పొడిచో, తడిగుడ్డతో గొంతు కోయడం ద్వారానో, కుట్రలు, కుతంత్రాలు తోనో, నీ ఎల్లో మీడియాతో ప్రచారం చేయించుకునో, 30 ఏళ్ల కిందట ఏదో విధంగా ముఖ్యమంత్రివి అయ్యావు. ఇప్పటికీ కూడా, జనం ముందుకు వచ్చినప్పుడు నేను గతంలో ఈ మంచి పని చేశాను అని ఒక్కసారి కూడా చెప్పుకోకుండా, నేను ఇంటికి కేజీ బంగారం ఇస్తాను, ఇంటికో బెంజి కారు కొనిస్తాను, సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అని ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తుంటావు పేదల గుండెల్లో గుడి కట్టుకునేలా ఈ పథకం చేశాను అని ఏనాటికైనా చెప్పుకోగలవా? అని అడిగాను.దీనికైనా సమాధానం చెబుతాడా అంటే దీనికీ చెప్పడు. పోనీ నాకు సమాధానం చెప్పకపోయినా, మీకైనా సమాధానం చెప్పాడా? అని అడుగుతున్నా. చెప్పలేదు అనడం కంటే చెప్పలేడు అనడమే కరెక్ట్. ఎందుకంటే ప్రజలతోనూ, పేదలతోనూ చంద్రబాబుది అతకని బంధం. చంద్రబాబు నోటికి ఫెవికాల్ వేసుకుంటాడు, ఫెవిక్విక్ పూసుకుని నోరు మూసుకుంటాడు. మరి మీ బిడ్డ, మీ జగన్ సిద్ధం సిద్ధం అని సభలు పెట్టి ఏం చెబుతున్నాడంటే ఇంటింటికీ మంచి చేస్తూ ఏకంగా రూ.2.70 లక్షల కోట్లు నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి, వివిధ పథకాల ద్వారా నగదు బదిలీ చేస్తున్నాడు. ఇదంతా చేసింది 58 నెలల పాలనలోనే. అది కూడా తొలిసారిగా పాలన చేపట్టాక చేసిన అభివృద్ధి ఇది. ఇవాళ మీ బిడ్డ మీ ముందు గొప్పగా నిలబడి, మేనిఫెస్టోను ఒక భగవద్గీత, బైబిల్, ఖురాన్ గా భావించి ఏకంగా 99 శాతం హామీలను నెరవేర్చి మీ ఆశీస్సులు కోరుతున్నాడు.ఇంటింటికీ పౌర సేవలను డోర్ డెలివరీ చేయిస్తున్నాడు మీ బిడ్డ. మీ జగన్ లంచాలు లేని, వివక్ష లేని వ్యవస్థ తీసుకువచ్చాడు. వైసీపీకి ఓటు వేయని వారికి కూడా మంచి చేసే వ్యవస్థ తీసుకువచ్చాం. గ్రామాల్లో పాఠశాలలు, ఆసుపత్రులు మార్చాడు మీ జగన్, వ్యవసాయాన్ని మార్చాడు మీ జగన్. అవ్వాతాతల ఆర్థిక సాధికారత ఇదీ అంటూ మీ బిడ్డ జగన్ చేసి చూపించాడు. మరి 14 ఏళ్లు చంద్రబాబు ముఖ్యమంత్రిగా చేశాడు జగన్ చేసిన దాంట్లో కనీసం 10 శాతం అయినా నేను చేశాను అని ఇదీ చంద్రబాబు గుండెలపై చేయి వేసుకుని ధైర్యంగా చెప్పగలడా? ప్రతి గ్రామానికి ఏడు వ్యవస్థలు తీసుకువచ్చాం. సచివాలయ వ్యవస్థ, వాలంటీరు వ్యవస్థ, ఆర్బీకే (రైతు భరోసా కేంద్రం) వ్యవస్థ, విలేజ్ క్లినిక్ వ్యవస్థ, ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీషు మీడియా, నాడు–నేడు, ప్రతి గ్రామంలో ఓ మహిళా పోలీస్, అక్కచెల్లెమ్మల ఫోన్లలో దిశా యాప్, గ్రామాల్లో డిజిటల్ లైబ్రరీ, ఓ లంచాలు లేని, వివక్ష లేని పాలనతో గ్రామ స్వరూపాన్నే మార్చానని ధైర్యంగా చెబుతున్నాడు మీ బిడ్డ జగన్.కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు ఏ గ్రామమైనా తీసుకోండి నేను చెప్పే ప్రతి మాట ప్రతి గ్రామంలో కనిపిస్తుంది. ప్రతి కుటుంబానికి, ప్రతి గడపకు ఏం చేశానో ధైర్యంగా మీ ముందు నిలుచుని చెప్పగలుగుతున్నాడు మీ బిడ్డ. మీకు మంచి జరిగితే మీ బిడ్డకు మీరే తోడుగా ఉండండి అని అడగ్గలుగుతున్నాడు మీ బిడ్డ. మీరు వేసే ఓటు ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునే ఓటు కాదు, మీరు వేసే ఓటుతో వచ్చే ఐదేళ్లలో మీ తలరాతలు మారుతాయి” అంటూ సీఎం జగన్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# ‘న్యాయపత్రం’ పేరుతో మేనిఫెస్టో

ప్రభుత్వ ఉద్యోగాలు కూడా ఇవ్వబోతున్నట్టు ప్రకటించారు. హైదరాబాద్‌లోని తక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జనజాతర బహిరంగ సభకు రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టోను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ప్రసంగించిన రాహుల్ గాంధీ ప్రజల మనసు నుంచి పుట్టిందే తమ మేనిఫెస్టో అని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. గత కొన్ని నెలల ముందు తుక్కుగూడలోనే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రకటించామని మళ్లీ ఇప్పుడు జాతీయ మేనిఫెస్టో రిలీజ్ చేసేందుకు వచ్చానని తెలిపారు. ఆ సమయంలో ఇచ్చిన గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే వాటిని ఇప్పుడు అమలు చేస్తున్నామన్నారు. తెలంగాణలో ఇచ్చిన హామీలను అమలు చేసినట్లుగానే జాతీయ స్థాయిలోనూ కచ్చితంగా అమలు చేసి తీరుతామని రాహుల్ గాంధీ తెలిపారు.ఈ మేనిఫెస్టోలో పొందుపర్చిన ఐదు న్యాయ సూత్రాలు భారతీయుల ఆత్మ అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా నిరుద్యోగులకు రూ.లక్ష జీతంతో ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. ఇందుకోసం యువతకు అన్ని రంగాల్లో శిక్షణ కూడా ఇప్పిస్తామని తెలిపారు. మరోవైపు మహిళ న్యాయం ద్వారా మహిళలకు ఏటా రూ.లక్ష మొత్తాన్ని నేరుగా బ్యాంకులో జమచేస్తామని తెలిపారు. నారీ న్యాయ్‌తో దేశ ముఖచిత్రం మారబోతోందని తెలిపారు. మరోవైపు కార్మికులకు జాతీయ స్థాయిలో కనీస కూలీని రోజుకు రూ.400కి పెంచుతామని వివరించారు.

పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పుకొచ్చారు. ఈ ఐదు న్యాయ సూత్రాల ద్వారా ఇకపై దేశంలో ఏ కుటుంబానికి ఏటా లక్ష రూపాయల ఆదాయం కంటే తక్కువ ఉండబోదంటూ రాహుల్ వివరించారు.ఏం చేయగలమో అదే మేనిఫెస్టోలో పెట్టామని రాహుల్ తెలిపారు. మోదీ అధికారంలోకి వచ్చాక దేశ ప్రజలు నిరుపేదలయ్యారని తెలిపారు. దేశంలో నిత్యం 30 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే రైతుల రుణాలు మాఫీ చేస్తామని తెలిపారు. ధనవంతులకు మోదీ రూ.16 లక్షల కోట్లు మాఫీ చేశారని రైతులకు మాత్రం మోదీ రూపాయి కూడా మాఫీ చేయలేదన్నారు. స్వామినాథన్ ఫార్ములా ప్రకారం రైతులకు మద్దతు ధర ఇస్తామన్నారు. దేశంలో 50 శాతం మంది వెనుకబడిన వర్గాలే ఉన్నారని బడుగుల జానాభా 50 శాతం ఉంటే ఆదాయం మాత్రం 5 శాతమే ఉందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు కల్పిస్తామన్నారు రాహుల్ గాంధీ.

## కూటమి అధికారంలోకి రాగానే

# 20 లక్షల ఉద్యోగాలు

నాశనం చేశాడని ఆరోపించారు. పల్నాడు జిల్లా క్రోసూరులో శనివారం నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ ‘కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది ఎన్డీయే ప్రభుత్వమే. ఏపీ ప్రయోజనాల కోసం పార్టీతో పొత్తు పెట్టుకున్నాం. జాబు కావాలంటే చంద్రబాబు మళ్లీ రావాలి. గంజాయి ఉంటే చాలు అనుకుంటే జగన్ అధికారంలో ఉండాలి. టీడీపీ, జేనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. పెదకూరపాడులో ఐటీపార్కు ఏర్పాటు చేస్తామని’ హామీ ఇచ్చారు.

### వాళ్లను అంతం చేసేందుకు బీజేపీతో కలిశాం

‘రాముడు దేవుడు అయినప్పటికీ వానర సైన్యంతో కలిసి రావణాసురుడిపై పోరాడారు. ఏపీలోనూ అలాగే అంతం చేసేందుకు బీజేపీతో కలిశాం. ముస్లింలు, బాలికలు, మహిళల్ని వైసీపీ నేతలు వేధించారు. 2014- 18 సమయంలో ముస్లింలకు ఏమైనా అన్యాయం జరిగిందా? వారికి మేం అండగా నిలిచాం. అధికారంలోకి వచ్చినా 4 శాతం రిజర్వేషన్లు కొనసాగిస్తాం. ఏపీలో జాబు రావాలంటే చంద్రబాబు మళ్లీ రావాలి.

యువత కంటే నా ఆలోచనలు చాలా ముందుంటాయి. అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాలు ఇప్పిస్తాం. సంపద సృష్టించి పేదలకు పంచుతాం. కొరియా నుంచి ఏపీకి కియా సంస్థను నేనే తీసుకొచ్చా. వేధింపులతో అమర రాజా కంపెనీ తెలంగాణకు వెళ్లింది. సూపర్ సిక్స్ తో మీ జీవితాల్లో మార్పు తీసుకొస్తాం.

### వైసీపీ సర్కార్ రూ.10 ఇచ్చి రూ.100 తీసుకుంటుంది

తల్లికి వందనం ద్వారా మహిళలకు ఏడాదికి రూ.15వేలు అందిస్తాం. పేదలకు ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తాం. పింఛన్ల పంపిణీలో సీఎం జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు. వైసీపీ సర్కార్ రూ.10 ఇచ్చి రూ.100 తీసుకుంటుంది. సచివాలయ ఉద్యోగులు పింఛన్లు ఎందుకు ఇవ్వలేరు. కూటమి అధికారంలోకి వచ్చాక రూ.4వేల పింఛన్ ఇస్తాం. కుమారుడికి ఏపీ, కుమార్తెకు తెలంగాణ రాసిచ్చానని ఓ తల్లి చెప్పారు. పిల్లలకే న్యాయం చేయలేదు. రాష్ట్రానికి వాళ్లు ఏం చేస్తారు. ఆడ పిల్లకు అన్యాయం జరిగితే ఇంట్లో తేల్చుకోవాలి, కానీ మా ఓట్లు చీల్చే ప్రయత్నం చేస్తున్నారని’ చంద్రబాబు ఆరోపించారు.

## రాహుల్ గాంధీకి దమ్ముంటే

# కాంగ్రెస్ హామీలపై చర్చకు రావాలి

కిషన్ రెడ్డి మాట్లాడుతూ ‘వరికి మద్దతు ధర కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రూ.1350 నేడు రూ.2,200 దాటింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ అధికారంలో ఉన్న 2014 వరకు చాలా తక్కువగా ఉంది. కనీస వేతనం మీ ప్రభుత్వం ఉన్నప్పుడు రూ.12 వేలు ఉంటే మేం దాన్ని రూ.18 వేలకు పెంచాం. మీడియాతో పాటు పెద్ద పెద్ద పరిశ్రమలలో ఆదివాసీలు, దళితులు లేరు అంటున్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే ఈ కంపెనీలు పెట్టారు. ఎస్సీలు, మహిళలు, దళితులకు జాబ్స్ ఇవ్వాలని మీకు అప్పుడు తెలివి లేదా? ప్రస్తుతం మా హయాంలో మోదీ నాయకత్వంలో మేకిన్ ఇండియా. కొత్తగా వ్యాపారం చేసే వారిని ప్రోత్సహించాం. ముద్రలోన్ ద్వారా బడుగు బలహీన వర్గాల వారికి లోన్స్ ఇచ్చాం.’

### బీసీని ప్రధానిని చేసిన ఘనత మాదే

‘దేశంలో ఉన్నతాధికారులలో మంత్రుల కింద చేస్తున్న ఐఏఎస్, కార్యదర్శులుగా ఉన్న వారు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రిక్రూట్ అయ్యారు. మేం అధికారంలోకి వచ్చాక ఎలాంటి రిక్రూట్ మెంట్ చేయలేదు. అన్ని వర్గాల వారికి ఐఏఎస్, కీలక పదవులు లేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన తప్పిదమే. బీసీ కమిషన్ కు చట్టబద్ధత కల్పించింది మేం. బీసీని ప్రధానిని చేసిన ఘనత మాదే. మీరు ఎప్పుడైనా బీసీని ప్రధానమంత్రిని చేశారా? అధికారంలో ఉన్నప్పుడు కేవలం మీ కుటుంబం గురించి మాత్రమే ఆలోచించారు. దళితుడైన బాబు జగ్జీవన్ రామ్ ను ఓడించింది మీరు. బీఆర్ అంబేద్కర్ ఎంపీగా పోటీ చేస్తే ఓడించింది కాంగ్రెస్ పార్టీ. అలాంటి పార్టీ నేతలకు బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 27 మంది బీసీలు తొలిసారి కేంద్ర మంత్రులుగా ఎన్డీఏ ప్రభుత్వంలోనే చేశారు.’ఎప్పుడైనా బీసీని ముఖ్యమంత్రిని చేశారా. బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని మేం ఇటీవల ధైర్యంగా చెప్పాం. కానీ మీరు ఆలోచన కూడా చేయలేదు. ఉమ్మడి ఏపీలో పలు పర్యాయాలు ఛాన్స్ వచ్చినా, కాంగ్రెస్ పార్టీ బీసీని ముఖ్యమంత్రిని చేయలేదు. చైనా బ్రాండ్‌ను రాహుల్ గాంధీ పొగుడుతున్నారు. ఇంత కంటే అవగాహనా రాహిత్యం దేశంలో ఎవరికి ఉండదు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి చిన్న వస్తువును సైతం చైనా లాంటి విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న చరిత్ర మీది. చైనా లాంటి బ్రాండ్లు తెలంగాణలో తయారుచేస్తామని రాహుల్ చెబుతున్నారు. అంటే చైనా బ్రాండ్లు గొప్పవని ప్రచారం చేస్తున్నారా? దిగుమతుల కంటే ఎగుమతులపై ఎన్డీఏ సర్కార్ ఫోకస్ చేస్తోంది. కానీ మీరు పనిగట్టుకుని చైనా లాంటి విదేశీ బ్రాండ్లకు ప్రచారం చేయడం సిగ్గుచేటు – కిషన్ రెడ్డి

### కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఏ టీమ్, బీ టీమ్‌లు

‘బీజేపీ తెలంగాణలో ఎవరికో బీ టీమ్ అని ప్రచారం చేస్తున్నారు. బీజేపీ పార్టీకి ఏ టీమ్, బీ టీమ్ లు అవసరం లేదు. గూట్లో రాయి తీయలేనోడు ఏట్లో రాయి తీస్తానన్నట్లుంది రాహుల్ గాంధీ వ్యవహారం. రేవంత్ రెడ్డి ఇంట్లో, సోనియా గాంధీ ఇంట్లో నోట్లు ముద్రించే మిషన్లు పెడితే తప్ప తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, డిక్లరేషన్లు, గ్యారంటీలు అమలు కావు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అడ్రస్ ఉండే పరిస్థితిలో లేదు. అందుకే, తెలంగాణలో అమలుకు నోచుకోని హామీలతో ప్రజలను మభ్యపెడుతోంది. మోదీ ప్రభుత్వం మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించింది. తుక్కుగూడ సభలో రాహుల్ గాంధీ హామీలపై ఢిల్లీలో అయినా, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో చర్చించేందుకు సిద్ధమా అని’ రాహుల్ గాంధీకి సవాల్ విసిరారు కిషన్ రెడ్డి.

## కేసీఆర్ ప్రజల్లోకి వెళ్తే

# వారికి నిద్ర పట్టడం లేదు

మంత్రులు తమకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని రైతుల సమస్యల గురించి కేసీఆర్ మాట్లాడితే అమాత్యులు ఆయన్ను తిడుతున్నారని మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని అంటున్నారని.. ఆయనకు సిగ్గు ఉందా.? అంటూ నిలదీశారు. రాహుల్ గాంధీ తన మేనిఫెస్టోలో ఇతర పార్టీ వాళ్లను పార్టీలోకి తీసుకోవద్దని పెడతారని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ మంత్రులు మాత్రం ఇతర పార్టీల నుంచి తమ పార్టీలోకి తీసుకుంటామని అంటున్నారంటూ సెటైర్లు వేశారు.

### అటు సూర్యుడు ఇటు పొడిచినా

కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల తర్వాత అటు సూర్యుడు ఇటు పొడిచినా మళ్లీ అధికారంలోకి రాదని హరీష్ రావు జోస్యం చెప్పారు. ‘మీరు ఎన్ని చేస్తారో చేయండి. కానీ గుర్తు పెట్టుకోండి. మేము వడ్డీతో సహా మీకు తిరిగి ఇస్తాం.’ అని హెచ్చరించారు. మీరు ఎన్ని చేసినా ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకూ మిమ్మల్ని వదిలిపెట్టమని వెంట పడతామని అన్నారు. లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. ‘200 మంది ఆత్మహత్య చేసుకుంటే కాంగ్రెస్ నేతలకు పరామర్శించడానికి సమయం లేదు. కేసీఆర్ హయాంలో పుట్ల కొద్దీ ధాన్యం పండితే కాంగ్రెస్ హయాంలో పుట్టెడు కష్టాలు ఎదురవుతున్నాయన్నారు. రైతులకు రుణమాఫీ చేయలేదు. ఎకరానికి రూ.15 వేల ఆర్థిక సాయం చేయలేదు. పంటకు మద్దతు ధర ఇవ్వలేదు. కాంగ్రెస్ వంద రోజుల పాలనలో ఒక్క హామీ నెరవేర్చలేదు. కేంద్రంలో ఉన్న బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే రైతులకు సహాయం చేయాలి. కేసీఆర్ కాలు పెట్టగానే బీజేపీ కళ్లు తెరిచి దీక్షలు చేస్తున్నారు. పంట ఎండిపోయిన రైతులకు వెంటనే ఎకరానికి రూ.25 వేల నష్ట పరిహారం ఇవ్వాలి. కాంగ్రెస్ నేతలు చిల్లర, బోగస్ మాటలు పక్కన పెట్టి రైతుల్ని ఆదుకోవాలి.’ అని డిమాండ్ చేశారు.

### ప్రశ్నించే గొంతును గెలిపించాలి

‘అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ఊపు తగ్గింది. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు ఎన్నికల కోడ్ అడ్డం పెట్టుకుంటున్నారు. రూ.2 లక్షల రుణమాఫీ, వడ్లకు, మక్కలకు రూ.500 బోనస్, రూ.4 వేల పింఛన్, రైతుబంధు రూ.15 వేలు, మహిళలకు రూ.2,500, కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం, రూ.4 వేల నిరుద్యోగ భృతి, ఆడపిల్లలకు ఉచిత స్కూటీ అందిన వాళ్లే కాంగ్రెస్ కు ఓటెయ్యండి. అందని వాళ్లు బీఆర్ఎస్ కు ఓటెయ్యండి. ప్రశ్నించే గొంతుకను గెలిపించాలి.’ అంటూ హరీష్ రావు పిలుపునిచ్చారు.

## సీఎం జగన్‌కు

# ఘన స్వాగతం

**కోవూరు :** నెల్లూరు జిల్లాలో వైయస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభ బస్సు యాత్ర 9వ రోజు అత్యంత ఘనంగా ప్రారంభమైంది. క్యాంప్ సైట్ నుండి కావలికి బయలుదేరిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి చింతా రెడ్డిపాలెం కోవూరు వద్ద ఘన స్వాగతం పలికారు.

కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కోవూరు మరియు రాజుపాలెం వద్ద పెద్ద ఎత్తున ప్రజలు జాతీయ రహదారి పైకి తరలివచ్చారు. బస్సు పైకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అభివాదం తెలియజేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి తో పాటు బస్సు పైకి ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాయచోటిలో

# కూటమి ఆత్మీయ భేటీ

**అన్నమయ్య** రాయచోటి పట్టణం లోని రాయచోటి చిత్తూర్ బైపాస్ రోడ్డు లో శనివారం రోజు అభి కన్వెన్షన్,హాల్లోటీడీపీఅభ్యర్థిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధ్వర్యంలో ( టీడీపీ+జనసెన+ బీజేపీ కూటమి )ఆత్మీయ సమావేశనీ ఏర్పాటు చేయడం జరిగింది.
ఈ సమావేశానికి ముఖ్య అతిథిగామాజీముఖ్యమంత్రి ,బీజేపీ రాజంపేటపార్లమెంటుఅభ్యర్థినల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.అలాగే అన్నమయ్య జిల్లా టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్ రాజు, పీలేరు అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్, సుగవాసిప్రసాద్, బాబు , రాయచోటినియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి మాజీ జెడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీలు సర్పంచులు. (టిడిపి,జనసేనా,బిజెపి) నాయకులు, కార్యకర్తలను,అభిమానులు ఈ కార్యక్రమానికి భారీగా తరలివచ్చారు

# గీతాంజలి మళ్లీ వచ్చింది.. మూవీ 11న విడుదల



2014లో కామెడీ అండ్ హార్రర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'గీతాంజలి'. భయపెడుతూనే ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్వించి బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబట్టింది. అయితే ఈ సినిమాకు కొనసాగింపుగా ప్రస్తుతం 'గీతాంజలి మళ్లీ వచ్చింది' అనే చిత్రం రానున్న విషయం తెలిసిందే. శివ తుర్లపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని కోన ఫిల్మ్ కార్పొరేషన్, ఎంవీవీ సినిమా సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. టైటిల్ పాత్రను అంజలి పోషిస్తుండగా.. శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేశ్, అలీ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 11 రంజాన్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఒక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో ప్రమోషన్స్ షూరు చేసింది చిత్రయూనిట్. ఈ క్రమంలోనే తాజాగా ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు సభ్యులు ఈ సినిమాకు యు/ఏ సర్టిఫికేట్‌ను జారీ చేశారు. ఇక రన్‌టైం విషయానికి వస్తే.. ఈ మూవీ 2 గంటల 20 నిమిషాలు ఉన్నట్లు తెలుస్తుంది. కోన వెంకట్ కథ, స్క్రీన్ ప్లేను అందిస్తుండగా.. ప్రవీణ్ లక్కరాజు ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు. గీతాంజలి' సినిమా ఎక్కడ ముగిసిందో.. అక్కడి నుంచే ఈ సీక్వెల్ మొదలవుతుందని టీజర్, ట్రైలర్‌లు చూస్తే అర్థమవుతుంది.

# బన్నీ సినిమాలో శ్రీముఖికి ఛాన్స్



టాలీవుడ్ స్టార్ యాంకర్ శ్రీముఖి బంపర్ ఆఫర్ కొట్టేసిందని టాక్. టీవీ రంగంలో యాంకర్‌గా క్షణం తీరిక లేకుండా గడుపుతూనే సినిమాల్లో అవకాశం దొరికినప్పుడల్లా సెలెక్టివ్ క్యారెక్టర్స్ చేస్తూ మెప్పిస్తోంది. తాజాగా ఆమె మరో క్రేజీ ఆఫర్ కొట్టేసిందని వార్తలొస్తున్నాయి. పాన్ ఇండియా హీరో సినిమాలో అవకాశం దక్కించుకుందని ప్రస్తుతం టాలీవుడ్‌లో టాక్ నడుస్తోంది. అల్లు అర్జున్ అట్లీ కాంబోలో పాన్ ఇండియా సినిమా తెరకెక్కనుందని, బన్నీ పుట్టినరోజు సందర్భంగా ఏప్రిల్ 8న అధికారికంగా ప్రకటన వస్తుందని ప్రచారం జరుగుతుంది. ఈ పాజెక్ట్‌లో శ్రీముఖి నటించనున్నట్లు సమాచారం. ఇందులో బన్నీకి చె÷-లలెలిగా ఆమె కనిపించనుందని టాక్. ఇప్పటికే వీరిద్దరూ త్రివిక్రమ్ డైరెక్షన్‌లో వచ్చిన ?జులాయి'లో నటించి ఆకట్టుకున్నారు. ఇప్పుడు మరోసారి వెండితెరపై కనిపించనున్నారని ప్రచారం గట్టిగా జరుగుతోంది.

# మేడమ్ టుస్సాడ్స్‌లో ఐకాన్ స్టార్ విగ్రహం..

## - స్పెషల్ వీడియో పంచుకున్న అల్లు అర్జున్



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరుదైన ఘనతను సాధించిన విషయం తెలిసిందే. ప్రతిష్ఠాత్మక మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియం-దుబాయ్‌లో ఆయన మైనపు విగ్రహం కొలువుదీరింది. ఈ విగ్రహాన్ని స్వయంగా అల్లు అర్జున్ ఆవిష్కరించడం విశేషం. ఇక ఈ వేడుకకు అల్లు అర్జున్‌తో పాటు అతడి ఫ్యామిలీ దుబాయ్‌లో సందడి చేసింది. అయితే ఈ విగ్రహంకు సంబంధించిన బీటీఏస్ వీడియోను తాజాగా అల్లుఅర్జున్ యూట్యూబ్ వేదికగా విడుదల చేశాడు. ఇక ఈ వీడియోలో తన మైనపు విగ్రహం సంబంధించిన విశేషాలను పంచుకున్నాడు. ఇక ఈ వీడియో మీరు చూసేయండి.'పుష్ప'తో పాన్ ఇండియా ఇమేజ్ సొంతం చేసుకున్న అల్లు అర్జున్, ఆ సినిమాతోనే ఉత్తమనటుడిగా జాతీయ అవార్డును అందుకొని, తెలుగులో ఆ క్రెడిట్ సాధించిన తొలి హీరోగా నిలిచారు. ఆరుసార్లు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకున్నారు. ప్రస్తుతం అభిమానులకు ఆయన ఐకాన్ స్టార్.

# పుష్ప-2 టీజర్ కోసం ప్లాన్




టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ సుకుమార్ కాంపౌండ్ నుంచి వస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప.. ది రూల్. పుష్ప ది రైజ్‌కు కొనసాగింపుగా వస్తోన్న ఈ చిత్రంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరోసారి పుష్పరాజ్‌గా రెట్టింపు వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నట్టు ఇప్పటివరకు షేర్ చేసిన పోస్టర్లు, వీడియోలు చెబుతున్నాయి. ఇప్పటికే రాక్‌స్టార్ డీఎస్పీ అండ్ టీం మ్యూజిక్ సిట్టింగ్స్‌లో బిజీగా ఉన్నట్టు ఓ స్టిల్ బయటకు కూడా వచ్చింది. ఇన్‌స్టాగ్రామ్‌లో సుకుమార్, సునీల్, ఫహద్ ఫాసిల్, బ్రహ్మాజీతో కలిసి దిగిన ఫొటోను షేర్ చేస్తూ.. యావత్ దేశంతోపాటు బహుశా ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొంతమంది సినీ ప్రేమికులు ఎదురు చూస్తున్నందున.. మేము టీజర్ ద్వారా దాని కోసం ప్లాన్ చేస్తున్నాము. ఆ రోజు కోసం మీరు సిద్ధంగా ఉన్నారా ? అంటూ అనసూయ భరద్వాజ్ క్యాప్షన్ ఇచ్చింది.

ఈ ఫొటో ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. పుష్ప ప్రాంఛైజీలో సునీల్ మంగళం శ్రీనుగా నటించగా.. అతడి భార్య మంగళం దాక్షాయణిగా నటించింది అనసూయ భరద్వాజ్. పుష్ప రాజ్ బాక్సాఫీస్‌ను షేక్ చేయడానికి మళ్లీ వస్తున్నాడు..

అంటూ మేకర్స్ లాంఛ్ చేసిన పోస్టర్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న పుష్ప ది రూల్ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోండగా.. ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# ఒకేసారి స్టార్ హీరోల పోటీ


## జూన్‌లో విడుదల కానున్న ముగ్గురి చిత్రాలు



బాక్సాఫీస్ వద్ద స్టార్ హీరోలు ఒకే నెలలో పోటీ పడితే ఎలా ఉంటుంది. మూవీ లవర్స్, అభిమానులకు మాత్రం పండగే అని చెప్పొచ్చు. అలాంటి విజువల్ ఫీస్ట్ త్వరలోనే ఉండబోతుందని కోలీవుడ్ సర్కిల్ సమాచారం. త్వరలోనే ముగ్గురు స్టార్ హీరోలు ఒకేసారి బరిలో దిగబోతున్నారని తాజా అప్‌డేట్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. విక్రమ్, ధనుష్, కమల్ హాసన్. ఈ ముగ్గురూ బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న వారే కావడం విశేషం. కాగా



వీటిలో ఒకటి లెజెండరీ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఇండియన్ 2 కమల్‌హాసన్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని జూన్ 13 లేదా 14న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని ఓ వార్త ఇప్పటికే ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది. మరోవైపు విక్రమ్ నటిస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి తంగలాన్ కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తోన్న ఈ చిత్రంలో మలబార్ సోయగం మాళవిక మోహనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని కూడా జూన్‌లో రిలీజ్ చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారని ఇన్‌సైడ్ టాక్. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి ధనుష్ స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న రాయన్ డీ50వ గా వస్తున్న ఈ చిత్రం నుంచి ధనుష్ గుండుతో మెడలో రుద్రాక్షమాల వేసుకొని కనిపిస్తున్న లుక్‌తోపాటు మరో లుక్ విడుదల చేయగా.. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా నిలుస్తున్నాడు. ఈ మూవీని జూన్ 7న విడుదలకు సన్నాహాలు కొనసాగిస్తున్నారు. ఒకవేళ ఇదే నిజమైతే బాక్సాఫీస్ వద్ద క్రేజీ పోరు చాలా ఆసక్తికరంగా మారనుందడంలో ఎలాంటి సందేహం లేదు.



# కాంగ్రెస్‌కు ఓట్ల పంట పండినట్టే

## - ఎన్నికల ముందు రేవంత్‌కు గుడ్ న్యూస్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** "అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చింది. 6 గ్యారంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసింది. ఒక గ్యారెంటీ అయినా ఇప్పటివరకు అమలు చేసిందా? వంద రోజుల్లో అన్ని చేస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక్కటి కూడా చేయలేదు కచ్చితంగా ప్రభుత్వాన్ని ఎండగడతాం అడుగడుగునా ఇబ్బంది పెడతాం" ఇలా భారత రాష్ట్ర సమితి నాయకులు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హడ్కో శుభవార్త చెప్పింది. ఈ శుభవార్త అలాంటి ఇలాంటిది కాదు. ఆరు గ్యారంటీల్లో ఎక్కువ దరఖాస్తులు వచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించింది. దీంతో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

**- 3000 కోట్లకు ఓకే..**

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం 3,500 ఇళ్ళ చొప్పున సంవత్సరానికి 4.5 లక్షల ఇళ్ళు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇటీవల ఈ పథకాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. సంవత్సరానికి 4.5 లక్షల ఇళ్ళు మాత్రమే కాదు రాష్ట్ర రిజర్వు కోట కింద 33,500 కేటాయించింది అయితే ఈ పథకానికి భారీగా నిధుల అవసరం ఉన్న నేపథ్యంలో రుణాలు ఇచ్చేందుకు హడ్కో అంగీకరించింది. రాష్ట్ర ప్రభుత్వ గ్యారంటీతో గృహ నిర్మాణ సంస్థకు 3000 కోట్ల రుణం అందించేందుకు హడ్కో ఓకే చెప్పింది. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత ఈ విషయాన్ని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించనుంది ఇప్పటికే ప్రభుత్వం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని భావిస్తున్న నేపథ్యంలో నిధుల కొరత రాకుండా ప్రయత్నాలు చేస్తోంది.

**- కేంద్ర ప్రభుత్వ సహాయం కూడా.**

ఇళ్ల నిర్మాణానికి సంబంధించి పట్టణ ప్రాంతాల్లో నిర్మించే గృహాలకు కేంద్ర ప్రభుత్వం 1.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోంది. అయితే కేంద్రం నుంచి కూడా ఆ మొత్తాన్ని సమీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర అధికారులు ఐదువేల కోట్ల రుణానికి హడ్కో కు ప్రతిపాదనలు పంపారు. ఆ మధ్య భద్రాచలంలో ఈ పథకాన్ని లాంఛనంగా మాత్రమే ప్రారంభిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అయితే నిన్న మొన్నటి వరకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టకపోవడం.. గత ప్రభుత్వం పంపిన రుణ ప్రతిపాదనలు కూడా ఉండడంతో హడ్కో ప్రాథమికంగా మూడు వేల కోట్ల రుణం మంజూరు చేసేందుకు అంగీకరించింది. ఈ రుణంలో భాగంగా మొదటి దశలో 850 కోట్లు విడుదల చేయనుంది.

**- గత ప్రభుత్వ హయాంలో పూర్తికాలేదు**

ఇక గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకాన్ని చేపట్టిన సంగతి విదితమే. నిధులు లేకపోవడంతో అప్పట్లో కొన్ని డబుల్ రూం ఇళ్ళ నిర్మాణ పనులను ప్రభుత్వం చివరి దశలో నిలిపివేసింది. వెయ్యి కోట్లు రుణం తీసుకొని ఆ పనులు పూర్తి చేయాలని భావించింది. అప్పట్లో హడ్కో కు ప్రతిపాదనలు కూడా పంపింది. శాసనసభ ఎన్నికల సమయం వరకు ఆ రుణం మంజూరు కాలేదు. శాసనసభ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం ఓడిపోవడం కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మునుపటి ప్రభుత్వ రుణ ప్రతిపాదనకు తాజాగా ఆమోదం తెలిపింది. అయితే ఆ నిధులతో నిలిచిపోయిన పనులు మొత్తం పూర్తి చేసి పెండింగ్ లో ఉన్న బిల్లులు మొత్తం చెల్లించే ఆలోచనలో ప్రభుత్వ ఉంది. సరిగ్గా పార్లమెంట్ ఎన్నికల ముందు హడ్కో రుణం ఇచ్చేందుకు అంగీకారం తెలపడంతో ప్రస్తుత రేవంత్ ప్రభుత్వానికి దాదాపుగా ఇళ్ల ఇబ్బందులు తప్పినట్టేనని ఇది మాకు ఓట్ల పంట పండిస్తుందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు.

# మందుల ధరల పెరుగుదల హేయమైన చర్య



డా.సంజయ్ రెడ్డి

## - అధిక ధరలు పెంచడం వల్ల పేదలకు కొనుగోలు కష్టం
## - బిజెపి విధానాలే మందుల పెరుగుదలకు కారణం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారతదేశంలోబీజేపీ అనుసరిస్తున్న విధానాలకారణంగానే మందుల ధరలు పెరగడానికి కారణమని తెలంగాణస్టేట్ ఫార్మసీ కౌన్సిల్ మాజీఅధ్యక్షులు, ఫార్మకాలజిస్ట్ డాక్టర్ఎ. సంజయ్ రెడ్డి తెలిపారు. ఏప్రిల్ఒకటి తర్వాత తయారయ్యే మందులుధరలను 10.75 శాతం పెంచాలనినిర్ణయించిన నేపథ్యంలో ధరల పెరుగుదల వలన పేదలకు మధ్యతరగతి రోగులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని ఆయన శుక్రవారంఆయన ఒక ప్రకటన విడుదలచేశారు. ఈ ఔషధాల పెంపు ప్రతికుటుంబానికి పెనుభారంగామారుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. పదేండ్ల క్రితం ఫార్మాకంపెనీలకు ఐటీ నుంచిమినహాయింపు ఉండేదనీ, బీజేపీఅధికారంలోకి వచ్చాక ఐటీతో పాటుజీఎస్టీ తదితర పన్నులు విధిస్తున్నదనితప్పుపట్టారు. పదేండ్ల క్రితంకంపెనీలు మినహాయింపుతోమిగిలిన నిధులను రీసెర్చ్ అండ్‌డెవలప్మెంట్కు ఉపయోగించేవనీ, బిజెపి ప్రభుత్వ విధానాల వల్లఇప్పుడు పరిశోధన తగ్గిందనిచెప్పారు. దీనికి తోడు ప్రభుత్వ రంగసంస్థలైన ఐడీపీఎల్, హిందుస్థాన్‌యాంటీబయాటిక్స్ లిమిటెడ్ వంటిపెరుగుదలకు దారి తీశాయన్నారు. ఔషధాల తయారీకి సంబంధించిముడిసరుకు కోసం ఎక్కువగా చైనాతదితర దేశాల పై ఇప్పటికీఆధారపడాల్సిన పరిస్థితి ఇప్పటికీనెలకొని ఉందని చెప్పారు. 923రకాల ఫార్ములాలతో తయారయ్యేమందుల ధరలు పెరగడమంటే ప్రతికుటుంబంపై విపరీతమైన అదనపు భారంపడినట్టేనని తెలిపారు. మధుమేహం, బీపీ వంటిదీర్ఘకాలిక రోగులున్న కుటుంబాలకుఇది మరింత ఆర్థిక భారమని ఆవేదనవ్యక్తం చేశారు. కేంద్రంలో ప్రత్యేకంగాఫార్మా పాలసీని తీసుకువచ్చి సామాన్యులను ఆదుకోవాలని ఆయనడిమాండ్ చేశారు బల్క్ డ్రగ్‌పార్కులను ఏర్పాటు చేసిఎఫ్ల్యూయెంట్ ట్రీట్ మెంట్ ప్లాంట్ లఏర్పాటు ఖర్చును ప్రభుత్వంభరించడంతో పాటు ఉచితంగాభూమిని కేటాయించి ఫార్మాకంపెనీలను ప్రోత్సహించాలనిసూచించారు. నూతన ఫార్మాకంపెనీ పాలసీ ని ఫార్మసీ టెక్నికల్‌పర్సన్స్ ద్వారా రూపొందించాలని సంజయ్ రెడ్డి కోరారు.

# కబ్జారాయుల కన్ను పడితే పార్కులైన స్వాహా

## - కేవీఆర్ రెయిన్‌బో కాలనీలోని పార్కును కాపాడండి: బీజేపీ
## - ఖాళీగా పెడితే కబ్జా అయ్యే అవకాశాలు



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి 1వ డివిజన్ కేవీఆర్ రెయిన్‌బో కాలనీలో గల రూ. 15 కోట్ల విలువైన 2 వేల గజాల పైచిలుకు పార్కు స్థలాన్ని ఆక్రమణకు గురికాకుండా కాపాడాలని నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్‌ను కోరుతూ శనివారం స్థానిక బీజేపీ నాయకులు మున్సిపల్ కార్యాలయంలోని మేనేజర్‌కు ఒక ఫిర్యాదు లేఖను అందజేశారు. అనంతరం ఎన్ఎంసీ బీజేపీ అధ్యక్షులు ఆకుల సతీష్ మాట్లాడుతూ గతంలో నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన గోపి(ఐఏఎస్) రెయిన్‌బో కాలనీలో ఉన్న 2 వేల గజాల పైచిలుకు స్థలాన్ని లేఔట్‌లో పార్కు స్థలంగా ఉన్నట్లు ధృవీకరించి ఫెన్సింగ్ వేయించి, పార్కు సూచిక బోర్డు ఏర్పాటు చేయించి, లక్షల రూపాయలు వెచ్చించి పిల్లలకు ఆటవస్తువులు వంటివి నెలకొల్పారని, అయినప్పటికీ గత రెండు నెలల క్రితం కొందరు ప్రైవేటు వ్యక్తులు ఈ స్థలం మాదేనంటూ పార్కులో పరికరాలను ధ్వంసం చేసి ఆక్రమణలకు పాల్పడితే వారిపై ఇప్పటివరకు సంబంధిత శాఖాధికారులు ఎలాంటి చర్యలుగానీ, కేసులు నమోదు చేయలేదని ఆరోపించారు. ఇప్పటికైనా నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ స్పందించి పార్కు స్థలాన్ని కాపాడాలని అదే విధంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపి బాచుపల్లి కేవీఆర్ రెయిన్‌బో కాలనీలోని ఈ పార్కును రక్షించాలని పత్రికాముఖంగా కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి గొల్ల కృష్ణ, భిక్షపతి యాదవ్, కార్యదర్శి అరుణ్ రావు, 33వ డివిజన్ అధ్యక్షులు ఎల్ల స్వామి, శ్రీ హోమ్స్ శివరాం తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంటులో కాంగ్రెస్‌ను గెలిపించండి

## - తుక్కుగూడ వేదికగా మంత్రి పొన్నం పిలుపు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం తుక్కుగూడలో కాంగ్రెస్ నిర్వహించిన జనజాతర సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తోడు దొంగల్లా బిజెపి, బిఆర్ఎస్ లు తిరుగుతున్నాయని విమర్శించారు. పదేళ్లు సిఎంగా పనిచేసిన కెసిఆర్.. ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని.. నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. కెసిఆర్ భాషను చూసి ప్రజలే తిరుగబడతారన్నారు. అసెంబ్లీకి రాని వ్యక్తి.. జిల్లాల బాట పట్టారని మండిపడ్డారు. లోక్ సభ ఎన్నికల్లో నియంతృత్వ బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పొన్నం అన్నారు. రాష్ట్రంలో అన్ని ఎంపి స్థానాలను కాంగ్రెస్ గెలవాలన్నారు. ప్రజాప్రభుత్వాన్ని తెలంగాణ ఏర్పాటు చేశామని? ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అందించబోతున్నామని చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టో దేశంలో మార్పునకు శ్రీకారం చుట్టబోతోందని మంత్రి పొన్నం అన్నారు.

# హైదరాబాద్ బిజెపి అభ్యర్థి మాధవీలతకు భద్రత

## - వై ప్లస్ సెక్యూరి కల్పిస్తూ హోంశాఖ ఉత్తర్వులు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** బీజేపీ తరపున పోటీచేస్తున్న హైదరాబాద్ అభ్యర్థి మాధవీలతకు భద్రత పెంచారు. హైదరాబాద్ అనేది ఎంత సెన్సిటీవ్ నియోజకవర్గమో అందరికీ తెలిసిన విషయమే. అందుకే అక్కడి నుంచి పోటీ చేస్తున్న కొంపెల్ల మాధవీలతకు హై సెక్యూరిటీ కల్పిస్తూ కేంద్ర హోంశాఖ నిర్ణయం తీసుకుంది. ఆమెకు వై ప్లస్ సెక్యూరిటీ కల్పిస్తూ.. కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ లోఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీపై మాధవీలత పోటీ చేస్తున్నారు. ఈ క్రమంలోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వైఓ ప్లస్ సెక్యూరిటీలో భాగంగా మాధవీలతకు 11 మంది పోలీసు సిబ్బంది సెక్యూరిటీగా ఉంటారు. ఆరుగురు పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్లు ఆమెకు ఎల్లప్పుడూ భద్రతగా ఉంటారు. మరో ఐదుగురు సాయుధులైన గార్డులు మాధవీలత ఇంటి వద్ద సెక్యూరిటీగా ఉండనున్నారు. పొలిటికల్ లీడర్స్, వ్యాపారవేత్తల భద్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్రం సెక్యూరిటీ కల్పిస్తోన్న సంగతి తెలిసిందే. మాధవీలత ప్రముఖ విరించి ఆస్పత్రి చైర్ పర్సన్‌గా ఉన్నారు. ఈమె గత కొంతకాలంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ యాకుత్‌పురాలోని సంతోశ్‌నగర్‌లో పుట్టి పెరిగిన మాధవీలత.. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నత చదువులు చదివారు. ఆర్టిస్ట్, ఫిలాసఫర్, భరతనాట్య నృత్యకారిణి, ఎంటప్రిన్యూర్ అయిన మాధవీలత.. విరించి గ్రూఫ్ ఫౌండర్ కొంపెల్ల విశ్వనాథ్‌ను 2001లో మ్యారేజ్ చేసుకున్నారు. ఈమె లతామా ఫౌండేషన్ ఛైర్‌పర్సన్‌గా కూడా పనిచేస్తున్నారు. గత 2 సంవత్సరాలుగా పాతబస్తీ వేదికగా గోశాలతో పాటు భారీ యజ్ఞశాల ఏర్పాటు చేసి.. హిందూ ధర్మాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. పాతబస్తీలో ఇప్పటివరకు ఓటమి చూడని అసదుద్దీన్ ఓవైసీపై ఆమె పోటీ చేస్తున్నారు. ఈసారి ఆయన్ను ఓడించి తీరుతానని మాధవీలత గట్టిగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సున్నితమైన పాతబస్తీలో ఆమె ప్రచారం, పర్యటనలు ఉండటంతో.. కేంద్రం వై ప్లస్ సెక్యూరిటీ కల్పించింది.

# మేము ప్రతిష్టాత్మక రామమందిరం నిర్మించాం

## - కాంగ్రెస్ దీనిని తీవ్రంగా వ్యతిరేకించింది
## - ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి కూడా రాలేదు
## - అజ్మీర్ సభలో ప్రధాని మోడీ విమర్శలు



**జయపుర (ప్రశ్న న్యూస్) :** నవ భారత నిర్మాణానికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని రాజస్థాన్ అజ్మీర్ ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అజ్మీర్ లో పర్యటించారు. ప్రధాని మోదీ రోడ్ షోకు భారీ సంఖ్యలో జనం రోడ్లపైకి వచ్చారు. ప్రధాని మోదీకి చేతులు ఊపుతూ అభివాదం చేశారు. రోడ్ షో అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు అయన. కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. దేశంలో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన రామమందిర నిర్మాణాన్ని తాము నిర్మించామన్నారు. ఈ నిర్మాణంతో మీరందరూ ఆనందంగా ఉన్నారా లేదా అని ప్రజలను అడిగారు ప్రధాని మోదీ. కానీ కాంగ్రెస్ వ్యతిరేకించిందని తెలిపారు. నిర్మాణం పక్కన పెడితే ప్రాణప్రతిష్ఠ రోజు హాజరుకాలేదన్నారు. ఈ రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ వల్ల మీ మనసుకు శాంతి చేకూరిందా లేదా అని అడిగారు. కానీ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు హాజరైతే వారిని దూరం పెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఇది శాంతి చూకూరుస్తుందా అని ప్రశ్నించారు. దేశంలో శ్రీరామ చంద్ర ప్రభువును అనాదిగా పూజిస్తూ వస్తున్నామని, ఎవరైనా ఇతరులు పలకరిస్తే కూడా రాం రాం అని వినయంగా సమాధానం ఇస్తామని చెప్పుకొచ్చారు. అలాంటిది కాంగ్రెస్ రామ మందిర నిర్మాణంలో భాగస్వామ్యం కాకపోవడంపై చురకలు అంటించారు. అలాగే కాంగ్రెస్ వల్ల అభివృద్ధి మొత్తం వెనుకకు వెళ్లిపోయిందని ఆరోపించారు. కాంగ్రెస్ ఎన్నడూ పేదల, అట్టడుగువర్గాల శ్రేయస్సు గురించి.. యువకుల గురించి ఆలోచించలేదన్నారు. 100 ఏళ్ల భారతాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు ఈ ప్రధాని పదవిని పౌరులు ఇచ్చిన గొప్ప అవకాశంగా భావిస్తున్నానన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588